స్తంభోద్భవుడికి శాస్త్రోక్తంగా

స్వాతి పూజలు

హరిహరులకు విశేష పూజలు

5 నుంచి పాతగుట్టలో పవిత్రోత్సవాలు



8లో...

కలశాలకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



నిమ్స్ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

వీలైనంత త్వరలో నిమ్స్‌లో ఐపీ సేవలు


నిమ్స్‌ను సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్

20లో...

epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

యాదాద్రి భువనగిరి

మంగళవారం ● 1 ఆగస్టు 2017





నిరుపేదల కుటుంబాల్లో

దీపం వెలుగులు

- గ్రామాల్లో తప్పనున్న పొగ తిప్పలు
- గ్యాస్‌లేని నిరుపేద కుటుంబాలన్నింటికీ దీపం కనెక్షన్లు
- అర్హుల గుర్తింపు ప్రక్రియ చేపట్టనున్న తహసీల్దార్లు
- లబ్ధిదారుల ఎంపిక అధికారం కలెక్టర్లకే..



(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

గ్యాస్ కనెక్షన్ లేని ప్రతి పేద కుటుంబానికి దీపం పథకం కింద ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పథకం ప్రక్రియను సులభతరం చేసింది. ఆహార భద్రత కార్డు కలిగి గ్యాస్ కనెక్షన్‌లేని ప్రతి కుటుంబానికి దీపం పథకం అందనుంది. గతంతో దీపం పథకం లబ్ధిదారుల ఎంపికకు ఇన్‌చార్జి మంత్రుల అనుమతి తప్పనిసరిగా ఉండగా ఆ అధికారాన్ని జిల్లా కలెక్టర్లకు.. అదే విధంగా లబ్ధిదారుల గుర్తింపు బాధ్యతలను కూడా ఎంపీడీవోల నుంచి తప్పించి తహసీల్దార్లు, పౌర సరఫరాల శాఖకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి గ్యాస్ కనెక్షన్‌లేని ప్రతి కుటుంబానికి సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. తద్వారా తెలంగాణను పొగలేని రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అడుగులు వేస్తున్నారు.

వివరాలు 8 లో...

తగ్గని మోత....

తప్పని బాధ

ప్రభుత్వం ఆదేశించినా మారని తీరు

పుస్తకాల సంచులపై విద్యార్థులకు తప్పని తిప్పలు



చౌటుప్పల్ : విద్యార్థులకు పుస్తకాల భారాన్ని తగ్గించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలిచ్చినా వాటిని అమలు చేసే వారు మాత్రం కనిపించడం లేదు. అవసరమున్నా లేకున్న కిలోల కొద్ది పుస్తకాలు ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు ఇప్పటికి మోస్తూనే ఉన్నారు. వారంతా రోజు అధికారులకు కనిపిస్తున్నా తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో తగని మోతతో విద్యార్థులకు భారం తప్పడం లేదు.

వివరాలు స్ప్రెడ్ లో...

వాహనదారులూ...

పారాహుషార్



(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)

నగరంలో ట్రాఫిక్ నిబంధనలు.. ఇక నుంచి గ్రామీణ జిల్లాలో కూడా అమలు కానున్నాయి. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై హైదరాబాద్‌లో ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్న పాయింట్ల విధానం రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా అమల్లోకి రానుంది. ఇరుకైన రోడ్లు.. పార్కింగ్ సదుపాయం లేని పట్టణాలు, గ్రామాలు.. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేని గ్రామీణ ప్రజలు.. ఈ కొత్త నిబంధనలతో కష్టాలపాలు కావాల్సిందే...



- గ్రామీణ జిల్లాలో.. నగర ట్రాఫిక్ నిబంధనలు..
- ఉల్లంఘిస్తే.. పాయింట్ పడుద్ది..
- 12 పాయింట్లకు లైసెన్స్ రద్దు..
- రద్దయినా నడిపితే జైలుకే...
- నేటి నుంచి అమల్లోకి...

రోడ్డు మీద వాహనంతో అడ్డగోలుగా దూసుకువెళుతున్నారా? ట్రాఫిక్ నిబంధనలు ఏమాత్రం తలకెక్కించుకోవడం లేదా? వాహనాన్ని ఎక్కడిపడితే అక్కడ పార్క్ చేస్తున్నారా? మోటర్ సైకిల్ నడుపుతూ హెల్మెట్ పెట్టుకోవడం లేదా? అలాంటి వారు ఇక నుంచి జాగ్రత్తగా ఉండాల్సిందే. ఒళ్లును నియంత్రించుకుని వాహనాన్ని నడపాల్సిందే. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా మీ వాలెట్ లో పాయింట్లు చేరి మీపని పడతాయి. ఈ పాయింట్లు మోతాదు మించితే మీ డ్రైవింగ్ లైసెన్స్ రద్దవుతుంది. లైసెన్స్ రద్దయినా వాహనం నడిపి పోలీసులకు చిక్కితే ఊచలు లెక్కించాల్సి ఉంటుంది.

- ఆంధ్రజ్యోతి- యాదాద్రి

అడ్డగోలుగా నడిపితే.. జైలుకే..





నేటి నుంచే పాయింట్ల.. కౌంట్ డౌన్
12 పాయింట్లు దాటితే లైసెన్స్ రద్దు
రద్దయినా నడిపితే కారాగారానికే..

నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ నిబంధనలు.. ఇక నుంచి గ్రామీణ జిల్లాలో కూడ అమలుకానున్నాయి.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనలపై హైదరాబాద్ నగరంలో ఆగస్టు ఒకటో తేదీ నుంచి అమలుల్లోకి రానున్న పాయింట్ల విధానం రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా అమల్లోకి రానుంది. పట్టణాలు, గ్రామాల్లో రోడ్లు ఇరుకుగా ఉంటాయి. వాహనాన్ని పార్కింగ్ చేసేందుకు సరైన జాగా ఉండదు. గ్రామీణులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన తక్కువ. ఇలాంటి పరిస్థితిలో అమల్లోకి తెస్తున్న కొత్త విధానంతో గ్రామీణులు చిక్కుల్లో పడే అవకాశం ఉంది. హెల్మెట్ లేకుండా మోటర్‌సైకిల్‌ని నడపడం, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు చిక్కడం.. తప్పుడు మార్గంలో వాహనం నడపడం.. తప్పుడు ప్రదేశంలో వాహనాన్ని నిలపడం.. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ట్రాఫిక్ సీసీ కెమెరాలకు చిక్కడం వంటి ఉల్లంఘనలకు జరిమానా మాత్రమే కాదు..

ఇక నుంచి పాయింట్లు నమోదు కానున్నాయి. దీని ప్రకారం రెండు సంవత్సరాల కాలపరిమితిలో 12 పాయింట్లు నమోదైతే ఆ వ్యక్తి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేస్తారు.. ఒక వేళ లైసెన్స్ రద్దు చేసినా వాహనాన్ని నడిపి పట్టుబడితే జైలుకి వెళ్లాల్సి ఉంటుంది.

ప్రాయశ్చిత్తానికి పాయింట్ల తగ్గింపు..

రెండేళ్ల కాలంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి లైసెన్స్ రద్దు అయ్యే పరిస్థితికి వచ్చిన వారు తమ తప్పులు తెలుసుకుని ప్రాయశ్చిత్త చర్యలకు సిద్ధమైతే పాయింట్లను తగ్గించే వెసులుబాటు ఉంది. రవాణ శాఖ గుర్తింపు పొందిన సంస్థ ఆధ్వర్యంలో డిఫెన్సివ్ ట్రెనింగ్ కోర్సు, ప్రమాద నివారణ జాగ్రత్తల కోర్సుల్లో శిక్షణ పొందితే మూడు పాయింట్లు తగ్గిస్తారు. రెండేళ్ల కాలంలో పాయింట్లు తగ్గించడానికి రెండు సార్లు మాత్రమే అవకాశం ఉంది.

గ్రామీణ జిల్లాలో కష్టతరమే...

హైదరాబాద్ మహానగరంలో మితిమీరిన ట్రాఫిక్ కారణంగా ఉల్లంఘనలపై కఠిన నిబంధనలు అమలులోకి తీసుకువస్తున్నారు. అయితే హైదరాబాద్ నగర శాంతి భద్రతలను పర్యవేక్షించే మూడు పోలీస్ కమిషనరేట్లలో ఆగస్టు ఒకటో తేదీ నుంచి అమల్లోకి వస్తున్న నిబంధనలు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో కూడా అమలు చేయాల్సివస్తోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని 16 మండలాల పరిధిలో ప్రస్తుతం 85,126 వాహనాలు ఉన్నాయి. వీటిలో 53,795 మోటార్ సైకిళ్లు, 4,327 కార్లు, 5,809 సరుకు రవాణా వాహనాలు, 6వేల ట్రాక్టర్లు, తదితర వాహనాలు ఉన్నాయి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఉల్లంఘనల్లో ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులు అనుమతి, సరుకుల రవాణ వాహనాల్లో ప్రయాణికుల తరలింపు, డ్రంకెన్ డ్రైవ్, అజాగ్రత్తగా వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వంటి నిబంధనలే ఎక్కువగా ఉంటున్నాయి.

జిల్లాల పునర్విభజన తర్వాత యాదాద్రి భువనగిరి జిల్లా శాంతిభద్రతల పర్యవేక్షణ రాచకొండ కమిషనరేట్ పరిధిలోకి వచ్చింది. దీంతో ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. తనిఖీల పేరుతో జిల్లాలో ఇప్పటికే ఈ- చలాన్ల రాస్తున్నారు. గ్రామీణ జిల్లాలోని పట్టణాల్లో సరియైన పార్కింగ్‌లేని ఇరుకైన రోడ్లలో కూడా చిన్న చిన్న ఉల్లంఘనలకు పోలీసులు ఫోటో తీసి వాటి ద్వారా ఈ-చలాన్లు రావడంపై ఇప్పటికే స్థానికుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. కొత్తగా పాయింట్ల విధానం అమల్లోకి గ్రామీణ ప్రజలకు కొత్త కష్టాలు వస్తాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అమల్లోకి తెస్తున్న పాయింట్లు విధానాన్ని రాచకొండ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో సడలించాలని స్థానికులు కోరుతున్నారు.

పాయింట్ల ప్రాతిపదిక ఇదీ..

- ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే.. ఒక పాయింట్
- హెల్మెట్ లేకుండా మోటర్ సైకిల్ నడపడం.. సీటు బెల్ట్ పెట్టుకోకుండా కారు నడపడం.. ఉల్లంఘనలకు ఒక పాయింట్
- ఆటోట్రాలీ, డీసీఎం, ట్రాక్టర్ వంటి గూడ్స్ వాహనాల్లో ప్రయాణికుల తరలింపునకు.. రెండు పాయింట్లు
- రాంగ్ రూట్‌లో వాహనం నడిపితే.. రెండు పాయింట్లు
- సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం.. ప్రమాదకరంగా వాహనం నడపం రెండు పాయింట్లు
- అతి వేగంతో వాహనాలు నడిపితే.. మూడు పాయింట్లు
- మద్యం తాగి మోటర్ సైకిల్ నడిపితే.. మూడు పాయింట్లు
- మద్యం తాగి కారు నడిపితే..నాలుగు పాయింట్లు
- మద్యం తాగి ఆటో/ క్యాబ్/ బస్సు/ లారీ నడిపితే.. అయిదు పాయింట్లు
- వాహనాలు అజాగ్రత్తగా నడిపి ఇతరుల మృతికి కారణమైతే... అయిదు పాయింట్లు..
- వాహనాలపై వెళుతూ దోపిడీలు.. దొంగతనాలకు పాల్పడితేఅయిదు పాయింట్లు నమోదు చేస్తారు.

ఈ ఉల్లంఘనలను రాచకొండ ట్రాఫిక్ పోలీసులు ఆర్‌టీఏ వాలెట్‌తో అనుసంధానం చేసి.. ఎప్పటికప్పుడు వాహనదారుల పాయింట్లు రికార్డు చేస్తారు. ఈ ఉల్లంఘనలు 12 పాయింట్లకు చేరితే అప్పటి నుంచే ఆర్టీఏ అధికారులు ఆ వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తారు. లైసెన్స్ రద్దైన తర్వాత కూడ మళ్లీ వాహనం నడిపి పోలీసులకు పట్టుబడితే.. క్రిమినల్ కేసు నమోదు చేసి జైలుకు పంపుతారు.

కఠినంగా లెర్నింగ్ లైసెన్స్ నిబంధనలు..

డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీకి ముందు ఇచ్చే లెర్నింగ్ లైసెన్స్ జారీలో కూడ నిబంధనలు కఠినతరం చేశారు. గతంలో లెర్నింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోగానే జారీ చేసేవారు. ప్రస్తుతం సవరించిన నిబంధనల ప్రకారం లెర్నర్‌కు వాహనాన్ని నడపడంలో ప్రాథమిక అవగాహన ఉందా? లేదా? అన్న విషయాన్ని పరీక్షించనున్నారు. ప్రాథమిక పరీక్షలో ఉత్తీర్ణులైన వారికే లెర్నింగ్ లైసెన్స్ జారీచేస్తారు. ఆరునెలల పాటు లెర్నర్ శిక్షణ అనంతరమే పూర్తిస్థాయి డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేస్తారు. లెర్నర్‌గా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే లెసెన్స్ జారీ కష్టమే. సాధారణంగా 12 పాయింట్లు నమోదైతే.. లైసెన్స్ రద్దు చేస్తారు. అయితే లెర్నర్‌గా లైసెన్సు తీసుకున్న కాలంలో ఐదు పాయింట్లు నమోదైనా లైసెన్స్ జారీ చేయరు. ఈ ట్రాఫిక్ ఉల్లంఘనులు తిరిగి ప్రాథమిక పరీక్షకు హాజరై లెర్నింగ్ లైసెన్స్ పొందాల్సి ఉంటుంది.



మన దేవాలయం
వందేళ్ల అభయాంజనేయుడి ఆలయం



బొమ్మలరామారం: మండలంలోని రామలింగంపల్లి గ్రామంలోని హనుమాన్ అలయానికి ఘన చరిత్ర ఉంది. సుమారు వందేళ్ల క్రితం హనుమాన్ విగ్ర హం ప్రతిష్ఠించి చిన్న ఆలయాన్ని నిర్మించారు. నాటి నుంచి నేటి వరకు ఆలయంలోగల అభయాంజనేయ స్వామికి నిత్య పూజలు నిర్వహిస్తున్నారు. దాతల సహాయంతో గ్రామస్థులు ఈ ఆలయాన్ని పునర్నించారు.

నూతన ఆలయంలో దూపదీప నైవేద్యాలతో ప్రతి రోజు భక్తులు స్వామి వారిని కొలుస్తున్నారు. ప్రతి మంగళ, శనివారాలలో గ్రామస్థులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకొని ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి కోరికలు కోరుకుంటూ మొక్కులు చెల్లిస్తున్నారు. హనుమాన్ జయంతి, శ్రీరామనవమిని పండుగలను ఇక్కడ కన్నులపండువగా నిర్వహిస్తారు. హనుమాన్ జయంతి రోజు శోభయాత్రను గ్రామ యువకులు వైభవంగా నిర్వహిస్తారు. మంగళ,శని వారాల్లో ఆకుపూజ, అభిషేకాలు ఘనంగా నిర్వహి స్తారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



తుర్కపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో కీలక పాత్ర పోషిస్తున్న ఇంజనీరింగ్ కన్సల్టెంట్లను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 289 మంది ఉండగా జిల్లాలో 18మంది ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు ఉన్నారు. ఉపాధి హామీ పథకంలో ప్రతి పనిలో సాంకేతికపరమైన అనుమతులు, చెక్కు మేజర్‌మెంట్ అధికారులుగా విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వం తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదని చెబుతున్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం అన్ని శాఖలలో పని చేస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు వేతనాలు పెంచింది. బేసిక్ వేతనంలో ఈ 30 శాతాన్ని కలుపకుండాఅలవెన్సుగా ఇస్తున్నారు. దీంతో పెంచిన జీతం పూర్తి స్థాయిలో రావడంలేదు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఉపాధి హామీ పథకం అమలులో 11 సంవత్సరాలుగా పని చేస్తున్న ఇంజనీరింగ్ కన్సల్టెంట్లను ప్రభుత్వం పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. ప్రభుత్వం అన్ని శాఖలలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరిని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీని మాకు కూడా వర్తింప చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.

-బి.రాజశేఖర్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ సంఘం అధ్యక్షుడు, యాదాద్రి జిల్లా

ఆర్థిక ఇబ్బందులు తాళలేక
వివాహిత ఆత్మహత్యాయత్నం

ఆలేరు: పేదరికం, ఆర్థిక ఇబ్బందులు తాళలేక వివాహిత ఆత్మహత్యాయ త్నానికి పాల్పడిన సంఘటన ఆలేరు మండలంలో సోమవారం జరిగింది. గ్రామస్థులు తెలిసిన వివరాల ప్రకారం మండలంలోని శారాజీపేటకు చెందిన పుట్టల లక్ష్మి (33) అనే వివాహిత పేదరికానికి ఆర్థిక ఇబ్బందులు తోడై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. తీవ్రంగా కాలిన ఆమెను కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆలేరులోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. తహసీల్దార్ ఎం విజయకుమారి ఆస్పత్రిలో చేరిన లక్ష్మి నుంచి ఆత్మహత్యహత్నానికి గల కారణాలపై వాంగ్మూలం సేకరించారు. లక్ష్మి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం సికిందరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు.

ప్రేమించి మోసం చేశాడని యువతి...

భువనగిరి క్రైం: ప్రేమించి మోసం చేశాడని ప్రియుడి ఇంటి ఎదుట యువతి ఆత్మహత్యకు యత్నించింది. ఈ సంఘటన మండలంలోని చందుపట్ల గ్రామంలో సోమవారం జరిగింది. 108 సిబ్బంది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బీబీనగర్ మండల కేంద్రం అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన బత్తుల నాగలక్ష్మి, భువనగిరి మండలం చందుపట్ల గ్రామానికి చెందిన మాటూరి రవీందర్ కొంతకాలం నుంచి ప్రేమించుకుంటున్నారు. నాగలక్ష్మి సోమవారం రవీందర్ ఇంటికి వెళ్లిపెళ్లి చేసుకోమని అడుగగా, అతడు నిరాకరించడంతో ఊరిచివరలో ఉన్న దుర్గమ్మ గుడి వద్ద పురుగుల మందు తాగింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను స్థానికులు చికిత్స నిమిత్తం 108 సిబ్బంది సహాయంతో భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

కొండమడుగులో చోరీ

బీబీనగర్: మండలంలోనిలోని కొండమడుగు గ్రామంలో చెవ్వుల పద్మారెడ్డి అనే వ్యక్తి ఇంట్లో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి బంగారు, వెండి ఆభరణాలను అపహరించారు. కుటుంబ సభ్యులు, ఎస్ఐ సురేశ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చెవ్వుల పద్మారెడ్డి కుటుంబ సభ్యులు ఆదివారం ఘట్‌కేసర్ మండలంలోని బరుషగూడెం గ్రామంలోని బంధువుల ఇంట్లో బోనాల వేడుకలకు వెళ్లారు. అదే రోజు రాత్రి పద్మారెడ్డి తిరిగి ఇంటికి వచ్చి చూడగా ,ఇంటికి వేసిన తాళాలు పగులగొట్టి ఐదున్నర తులాల బంగారం, 30తులాల వెండి ఆభరణాలను అపహరించుకుపోయినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ సురేష్‌కుమార్ ఘటన స్థలానికి వెళ్లి వివరాలను సేకరించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలి


సభ్యత్వం అందజేస్తున్న సతీష్

మోత్కూరు: బంగారు తెలంగాణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని టీఆర్ఎస్వీ జిల్లా ఇన్‌చార్జి సతీష్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొని మాట్లాడారు. సభ్యత్వ నమోదులో మండలాన్ని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు, టీఆర్ఎస్ యూత్ రాష్ట్ర కార్యదర్శి కందుల విక్రాంత్, గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, యూత్ మండల అధ్యక్షుడు బండి వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శివ, నరేందర్, పరమేశ్, తిరుమలేశ్, అవినాష్, నవీన్, శివచందన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల అందజేత


టై, బెల్ట్‌లు అందజేస్తున్న ఎంఈవో

అడ్డగూడూరు: విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో మన్నె అంజయ్య కోరారు. మండలంలోని జానకిపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం వైసీపీ మండల అధ్యక్షుడు ననుబోతు వెంకన్న టై, బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి, ఉన్నతస్థాయి కెదగాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ అశోక్ బాలెంల మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోవిందాపురం ఉపసర్పంచ్‌గా సత్యవతి

అడ్డగూడూరు: మండలంలోని గోవిందాపురం గ్రామ ఉపసర్పంచ్‌గా ఇమ్మడి సత్యవతిని సోమవారం వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాలుగో వార్డు సభ్యుడిగా ఎన్నికైన గంగారపు జోజప్పతో ఎన్నికల అధికారి, ఎంఈవో మన్నె అంజయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నాల వెంకటేశ్వర్లు, సర్పంచ్ మాదాను అనితాఆంథోని, పంచాయతీ కార్యదర్శి శంకర్, ఆర్.ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సత్యవతిని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

పాఠశాలల్లో సన్న బియ్యం అందించిన ఘనత సీఎందే...


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న సామేలు

ఆత్మకూరు(ఎం): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం సన్న బియ్యం అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. శనివారం ఆత్మకూరు ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంటను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. హెచ్ఎం ఎస్.భాస్కర్, ఉపాధ్యాయులు ఆయన వెంట ఉన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి: ఆర్డీవో

బీబీనగర్: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓట హక్కు నమోదు చేసుకోవాలని ఆర్డీవో ఎంవీ భూపాల్ రెడ్డి సూచించారు. సోమవారం బీబీనగర్ జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు ఓటు నమోదుపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2017 జనవరి నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌రెడ్డి, ఆర్ఐ శ్రీకాంత్, వీఆర్వో జహంగీర్, హెచ్ఎం నాతి కుమారస్వామి పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఆర్డీవో భూపాల్ రెడ్డి

చిన్నపడిశాల సర్పంచ్‌కు షోకాజ్ నోటీసు

అడ్డగూడూరు: మండలంలోని చిన్నపడిశాల గ్రామ సర్పంచ్ దబ్బెటి నర్సయ్యకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. గ్రామపంచాయతీ నిధులు రూ. లక్షా 51 వేల 114 దుర్వినియోగం చేశారని, ఆ నిధులు మీ నుంచి ఎందుకు రాబట్టకూడదో 15 రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ విషయమై సర్పంచ్ నర్సయ్యను వివరణ కోరగా తనకు ఎలాంటి షోకాజ్ నోటీసులు అందలేదన్నారు. సర్పంచ్ దబ్బెటి నర్సయ్య గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం చేశారని తాము మూడు మాసాల క్రితం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని చుక్క శ్రీను, ముస్కు భిక్షంరెడ్డి, లొడంగి మల్లేష్, తీగల సికిందర్‌రెడ్డి సోమవారం విలేకరులకు తెలిపారు. తమ ఫిర్యాదు మేరకు అప్పట్లో ప్రత్యేకాధికారి విచారణ కూడా జరిపారని, ఈ మేరకే సర్పంచ్‌కు కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశా రని వారు చెప్పారు.

టీ.రేపాకలో
పట్టపగలే చోరీ

ఆత్మకూరు(ఎం): మండలంలోని టి.రేపాక గ్రామంలో జీగరి భీమేందర్ ఇంట్లో శనివారం గుర్తు తెలియని వ్యక్తులు పట్టపగలే చోరీకి పాల్పడ్డారు. మూడు రోజుల క్రితం టీ.రేపాకలో పిచ్చికుక్క దాడిలో గాయపడిన జీగరి నర్సమ్మను చికిత్స కోసం ఆమె కుమారుడు భీమేందర్ హైదరాబాద్ తీసుకెళ్లగా అతని భార్య మండలంలోని రాయిపల్లి గ్రామంలోని తల్లిగారి ఇంటికి వెళ్లింది. ఇంటికి తాళం వేసి ఉండటంతో శనివారం మధ్యాహ్నం స్కూటీపై వచ్చిన వ్యక్తి గడ్డపారతో తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించాడు. బీరువాలో ఉన్న వెండి పట్టీలు, బంగారు ఉంగరాన్ని ఎత్తుకెళ్లాడు. మధ్యాహ్నం ఇంట్లో శబ్దం వస్తుండగా అదే గ్రామానికి చెందిన రైతు నర్సమ్మ వచ్చిందేమో మాట్లాడదామని వెళ్లగా అతన్ని చూసి దొంగ ఇంటి వెనుక నుంచి పారిపోయి దూరంగా ఆపిన స్కూటీపై పరారయ్యాడని తెలిపాడు. పోలీసులకు సమాచారం అందించగా వారు వచ్చి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

యువజన కాంగ్రెస్
గ్రామ కమిటీల ఎన్నిక

అడ్డగూడూరు: మండలంలోని లక్ష్మీదేవి కాల్వ, ధర్మారం గ్రామాల్లో సోమవారం యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీలను మండల అధ్యక్షుడు కప్పల రాజేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. లక్ష్మీదేవికాల్వ గ్రామశాఖ అధ్యక్షుడిగా నల్లమాద సతీష్, ఉపాధ్యక్షుడిగా బండి వినోద్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా కన్నెబోయిన శంకర్, సహాయ కార్యదర్శిగా కంబాల లింగయ్య, ధర్మారం గ్రామశాఖ అధ్యక్షుడిగా నేరటి కుమార్, కప్పల శివగంగ, ప్రధాన కార్యదర్శి కత్తుల పూర్ణచందర్, సహాయ కార్యదర్శిగా చొప్పరి శ్రీను, కోశాధికారిగా రెడ్డిమల్ల మహేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొమ్మగాని అంజమ్మలక్ష్మయ్య, కన్నెబోయిన గంగరాజు, వల్లంభట్ల రవీందర్‌రావు, బండి విజయ్‌కుమార్, బాల్నె కొమురయ్య, రెడ్డి మల్ల యాదయ్య, బాల్నె భిక్షం, డి.పిచ్చయ్య, కె.లింగమల్లు, కె.రాజు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును
విజయవంతంచేయాలి

యాదాద్రి టౌన్: హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆగస్టు 1న నిర్వహించనున్న సీపీఐ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొలగాని సత్యనారాయణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం సిపీఐ కార్యాలయంలో గోడ ప్రతులను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐజిల్లా సహాయ కార్యదర్శి జిల్లా జానకిరాములు, మహిళా అధ్యక్షురాలు బండి జంగమ్మ, పట్టణ కార్యదర్శి పల్లెపు నర్సయ్య పాల్గొన్నారు.

బావిలో పడి బాలుడి మృతి

మఠంపల్లిరూరల్: ప్రమాదవశాత్తు బావిలో పడి బాలుడు మృతి చెందాడు. ఈ సం న్నాయి. ఈ సంఘటన మండలంలోని బక్కమంతులగూడెం గ్రామంలో జరిగింది. బంధు వులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గిడ్డిభిక్షం, సౌదమ్మల కుమారుడు గిడ్డిసైదులు(11) రోజువారి పనిలో భాగంగా సోమవారం పశువులను మేపడానికి వెళ్ళాడు. మధ్యాహ్నం సమయంలో నీరుతాగేందుకు బావిలో దిగి నీరు తాగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందినట్లు తెలిపారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి.

పీఆర్‌టీయూ బలోపేతానికి కృషి చేయాలి

మోటకొండూర్ : ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న పీఆర్‌టీయూ సంఘం బలోపేతానికి ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని సంఘం మండల అధ్యక్షుడు గడసందుల మధుసూదన్ అన్నారు. మండల కేంద్రం ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టీఎస్‌పీఆర్‌టీయూ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి ఉపేందర్ హాజరవుతున్నారని, కావున ఈ సమావేశానికి ఉపాధ్యాయులందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వెంకటేశ్వర్లు, వినోద్‌కుమార్, మహదేవ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లపై కేసులు ఉపసంహరించుకోవాలి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు, కార్మికులు

యాదాద్రి టౌన్ : ఆటో డ్రైవర్లపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి సీస శ్రీనివాస్ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా కొండపైకి ఆటోలు నడుపుకొని 600లకు పైగా కార్మికులు జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఆర్టీసీ బస్సులను నడపడంతో కార్మికుల జీవనోపాధి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి గుండ్లపల్లి సత్యనారాయణ, గండమల్ల మాతయ్య, మేడి అయిలయ్య, లక్ష్మీనారాయణ, బీసీ సంఘం నాయకులు అచ్చయ్య, నాయకులు హరిప్రసాద్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో...

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శాంతియుతంగా రాస్తారోకో చేస్తున్న ఆటో కార్మికులపై కేసులు పెట్టడం సబబుకాదని, కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి డిమాండ్ చేశారు. దేవస్థాన ఈవో, డీఎంలు అఖిలపక్ష నాయకులతో చర్చించి సమస్య పరిష్కరించాలని కోరారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో...

ఆటో డ్రైవర్లను అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెట్టడంపై ఏఐటీయూసీ జిల్లా సమితి సోమవారం తీవ్రంగా ఖండించింది. ఆ పార్టీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోరేటి రాములు, ఎండీ.ఇమ్రాన్, సీపీఐ మండల సహాయకార్యదర్శి జిల్లా జానకిరాములు, బీసీ సబ్‌ప్లాన్ అధ్యక్షుడు కళ్లెం కృష్ణ ఆటో కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కోకల రవి, ఆటో జేఏసీ నాయకులు మన్సూర్‌పాషా, గడ్డమీది దేవేందర్, ర్యాకల రాజు, సాయిలు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో....

ఆటో డ్రైవర్లపై పోలీసులు పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఐఎన్‌టీయూసీ పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుండ్లపల్లి నర్సింహ, నాయకులు రాంపల్లి రజనీకాంత్, రాజేందర్, ఆటో కార్మికులు ఉన్నారు.

నేడు ఆటోల బంద్

కొండపైకి ఆర్టీసీ బస్సులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆటో డ్రైవర్లు మంగళవారం ఆటోల బంద్‌కు పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్ల బంద్‌కు పట్టణంలోని వర్తక సంఘం స్వచ్ఛందంగా సహకరిస్తుందని ఆ సంఘం అధ్యక్షుడు మిట్ట రాంశంకర్ తెలిపారు. అదేవిధంగా ఐఎన్‌టీయూసీ, ఐఎఫ్‌టీయూసీ, సీపీఎం, సీపీఐ, టీడీపీ, కాంగ్రెస్ మద్దతు ఇస్తున్నట్టు ఆటో యూనియన్ జేఏసీ తెలిపింది.

హాస్టల్ ఆకస్మిక తనిఖీ

రాజాపేట : మండలంలోని రఘునాథ్‌పూర్ గ్రామంలోని బాలుర వసతి గృహాన్ని జడ్పీటీసీ నాగిర్తి రాజిరెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న మెనూను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో 50కి పైగా విద్యార్థులు ఉండాల్సిందిగా 12మందికి మాత్రమే ఉండడంతో ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయన వెంట సర్పంచ్ రామిండ్ల నరేందర్ ఉన్నారు.

కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి

ఆలేరు : కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం నాయకులు సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ నర్సింహులు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలరోజులైనా కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందక విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి కౌలు రైతుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బ్యాంకుల్లో పొందిన పంట రుణాలు 2లక్షల వరకు మాఫీ చేయాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు దూసరి సత్తయ్య, ఎలగల బాలయ్య, గడ్డమీది నరేష్, సుధాకర్ రెడ్డి, గణేష్, రమేష్ ఎక్బాల్, రాజేష్ పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

మోటకొండూర్ : తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి సామాజిక న్యాయం డిమాండ్ చేస్తూ హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించే సీపీఐ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని మండల కార్యదర్శి గడెగాని మాణిక్యం కోరారు. మండలంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈశ్వర్, చీర సత్యనారాయణ, వీరస్వామి, సిద్ధయ్య, నర్సింహ, శంకర్, కరుణాకర్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు చెక్కు అందజేత

మోటకొండూర్ : మండల పరిధిలో ఏర్పాటు చేయబోయే సీసీకెమెరాల ఏర్పాటుకు తన వంతు సాయంగా టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మోతె నర్సింహ సోమవారం రూ. 11వేల చెక్కును ఎస్‌ఐ అశోక్‌కుమార్‌కు అందచేశారు. కార్యక్రమంలో ఎగ్గిడి బాలయ్య, శ్రీశైలం, అంజయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

ఆత్మకూరు(ఎం) : ఎస్సీ వర్గీకరణకు ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మందుల లింగస్వామి డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు రిలే దీక్ష శనివారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లి పార్లమెంట్‌లో బిల్లు పెట్టేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకరావాలని కోరారు. దీక్షలో మండల అధికార ప్రతినిధి కూరెళ్ల సైదులు, కార్యదర్శి బి.ఉప్పలయ్య, యాదయ్య, గంగాధర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు : ఆలయ కమిటీ

యాదాద్రి టౌన్ : గుండ్లపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ నృసింహ రామలింగేశ్వరర ఆలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, దేవాదాయశాఖ అధికారుడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ కలకుంట్ల బాలనర్సయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి నర్సింహ్మాగౌడ్ విలేకరులతో మాట్లాడారు. సీజీఎఫ్ నిధుల క్రింద రూ.19.6లక్షలు, దాతల నుంచి రరూ.49వేలు సేకరించి ఆలయ జీర్ణోద్ధరణ చేసినట్టు తెలిపారు.ఆలయ పునర్నిర్మాణానికి సహకరించిన దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు.

పెసర విత్తనాల పంపిణీ

ఆలేరు : మండలంలోని గొలనుకొండ గ్రామాన్ని ఆహార భద్రత పథకంలో ఎంపిక చేసి 15ఎకరాల్లో పెసర విత్తనాల సాగుకు ఏడుగురు రైతులకు సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేసినట్టు ఏవో శ్రీప్రియ సోమవారం విలేఖరులతో చెప్పారు.

ఆర్‌ఎంపీపై చర్య తీసుకోవాలని వినతి

బొమ్మలరామారం : వైద్యం కోసం వచ్చిన మహిళపై లైంగిక వేదింపులకు పాల్పడిన ఆర్‌ఎంపీ డాక్టర్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని ప్రజా నర్సింగ్‌హోంలో ఆర్ ఎంపీ డాక్టర్ గా పనిచేస్తున్న డాక్టర్ ఇజాజ్ పాషపై చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌వో జయమ్మకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చిన మహిళలపై అసభ్యంగా ప్రవర్తించి లైంగిక చర్యలకు పాల్పడుతున్నాడని పిల్లలు కాని వారికి పిల్లలు పుట్టిస్తామని నాటు వైద్యం చేస్తూ మహిళలపై లైంగిక చర్యలకు పాల్పడుతున్నాడని ఎంఆర్వో దృష్టికి తీసుకువచ్చారు. ఎలాంటి అనుమతులు లేకుండా డెలవరీలు చేస్తూ వేలాది రూపాయలను వసూలు చేస్తున్నాడన్నారు. పలు పత్రికలలో వచ్చిన కథనాలను దృష్టిలో పెట్టుకుని మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించి లైంగిక వేదింపులకు పాల్పడిన డాక్టర్‌ను కఠినంగా శిక్షించి ఆసుపత్రిని సీజ్ చేయాలని కోరామని తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి చల్లూరి కుమార్, జిల్లా నాయకులు మైలారం జంగయ్య, లక్ష్మయ్య, ఎల్లయ్య ఉన్నారు.



వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఆలేరు : ఆటో అండ్ మోటార్ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ (ఇఫ్టూ) యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.నరేందర్ కోరారు. స్థానిక న్యూడెమోక్రసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆటో కార్మికుల సంక్షేమానికి వెయ్యి కోట్లు బడ్జెట్ కేటాయించాలని, ట్రాన్స్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్‌కు 8వ తరగతి చదివి ఉండాలన్న నిబంధనను తొలగించాలన్నారు.

భూసేకరణ పనులను అడ్డుకున్న గ్రామస్థులు



గ్రామసభలో అధికారులతో వాగ్వివాదం చేస్తున్న గ్రామస్థులు

తుర్కపల్లి : గందమళ్ల రిజర్వాయర్ నిర్మాణ పనుల్లో భాగంగా గ్రామంలో రెవెన్యూ అధికారులు చేపట్టిన భూసేకరణ సర్వే పనులను సోమవారం మధ్యాహ్నం గ్రామస్థులు అడ్డుకుని వెనక్కి పంపించారు. ప్రస్తుతమున్న గందమళ్ల చెరువు 9.8టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్‌గా మార్చేందుకు ప్రభుత్వం 950కోట్లు మంజూరు చేసింది. రిజర్వాయర్ పనులు చేపట్టేందుకు తహసీల్దార్ నాగలక్ష్మి, ఆర్‌ఐ వెంకట్ రెడ్డితో పాటు సర్వేయర్ల బృందం గ్రామాన్ని సందర్శించారు. సర్వే పనులు ప్రారంభిస్తున్న విషయం తెలుసుకున్న గ్రామస్థులు అక్కడికి చేరుకుని సర్వే పనులు అడ్డుకున్నారు. తాము ఎవరికి తెలియకుండా సర్వే పనులు ఎలా చేపడుతారని అధికారులను నిలదీశారు. రిజర్వాయర్ నిర్మిస్తే గ్రామంతో పాటు భూములు కోల్పోయి తామంతా రోడ్డున పడుతామని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్ నిర్మాణంతో భూములు, ఇండ్లు కోల్పోతున్న వారికి ఎకరాకు ఎంత పరిహారం ఇస్తారో ఎవరికి చెప్పలేదని దీనికి సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వకుండా ఎలా పనులు చేపడుతారన్నారు. ఒకవేళ రిజర్వాయర్ పనులు ప్రారంభిస్తే ఊరు, వ్యవసాయ భూములు పోకుండా చేపట్టాలని డిమాండ్ చేశారు. చెరువును 2టీఎంసీలతోనే ఇక్కడ రిజర్వాయర్ పనులు చేపట్టాలని ఈ రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయి జీవనోపాధి కోల్పోతున్న వారందరికి ఎకరాకు రూ.30లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని రెవెన్యూ అధికారులను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గజం ఉప్పలయ్య, సర్పంచ్ వెంకట్ రెడ్డి, నాయకులు గడిపె ఇస్తారి, రాములు, మల్లేశం, ఎలుగల వెంకటేశం, చంద్రయ్య, మాడిశెట్టి శ్రీనివాస్, శంకర్, పరమేష్ తదితరులు ఉన్నారు.

గ్యాస్ సమాచారం

తుర్కపల్లి

తుర్కపల్లి వైష్ణవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు. కొత్తగా గ్యాస్‌కనెక్షన్లకు సెల్ నంబర్లు: 9912305419, 9550195232

కూరగాయల ధరలు

కిలో ధర

దోసకాయ14, సొరకాయ6, టమాట84, చిక్కుడు40, క్యాప్సికం40, మిర్చి(సన్న)66 మిర్చి(దొడ్డు)35, క్యారెట్48, క్యాబేజీ20, బెండ24, దొండ12, పొట్లకాయ30, చామగడ్డ24, బీర24, కాకర24, ఆలుగడ్డ18, వంకాయ20, బీట్‌రూట్24, గోకర26, బీన్స్40, ఉల్లిగడ్డలు తెల్లవి-12, ఎర్రవి-12.

(ఆలేరు)

సినిమాలు

యాదగిరిగుట్ట

లక్ష్మీ - గౌతమినంద

ఆంధ్రజ్యోతి
5
భువనగిరి
ajbngpc@
gmail.com
యాదాద్రిభువనగిరి ● మంగళవారం 1 ఆగస్టు 2017
భువనగిరి ● బీబీనగర్

డిటెన్షన్ యోచనను మానుకోవాలి

భువనగిరి టౌన్ : విద్యారంగంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న డిటెన్షన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేశ్ అన్నారు. సోమవారం భువనగిరిలో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. డిటెన్షన్ విధానంతో డ్రాప్టౌట్ సంఖ్య పెరుగుతుందన్నారు. పరిష్కార మార్గంగా విద్యారంగంలో పేరుకపోయిన సమస్యలను పరిష్కరించి పూర్తి స్థాయి మౌలిక వసతులు కల్పిస్తే విద్యార్థులు చదువుల్లో ప్రతిభ చూపుతారన్నారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి వనం రాజు , బూరుగుపల్లి వెంకటేశ్, కల్లె మధు, ముక్కెర్ల మల్లేశం, బట్టుపల్లి నవీన్, ఉపేందర్ పాల్గొన్నారు.


కిషన్‌రావును సన్మానిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్ , జేసీ తదితరులు

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

భువనగిరి రూరల్ : క్రమశిక్షణ , అంకితభావంతో పని చేసిన ఉద్యోగిని సమాజం మరవదని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. భువనగిరి శివారులోని గ్రీన్ ల్యాండ్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం ఎంపీడీవో గోపాలకిషన్‌రావు ఉద్యోగ విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనితారామచంద్రన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పదని, నిజాయితీగా సేవలు చేసి అందరి మన్ననలు పొందిన గోపాలకిషన్ రావును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పలువురు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఆయన్ని ఘనంగా సన్మానించారు. ఎంపీపీ వెంకటేష్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జేసీ రవినాయక్, డీఆర్వో ఆర్ మహేందర్‌రెడ్డి, డీఆర్‌డీవో వెంకట్రావ్, ఆర్డీవో ఎంవీ.భూపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు సత్తిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఎం శ్రీనివాస్‌గౌడ్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పలవురు నాయకులు పాల్గొన్నారు.

భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేయాలి

భువనగిరి రూరల్ : హెచ్ఎండీఏ పరిధిలోని ఐదు మండలాల్లో భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేసి పేదలకు 3ఎకరాల భూపంపిణీ చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరిలో జరిగిన సమావేశంలో వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండమడుగు నర్సింహ, ప్రజాఫంట్ నాయకుడు బట్టు రాంచంద్రయ్య, గీతా కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాటూరి బాలరాజు, పీపీఎం రాష్ట్ర కన్వీనర్ సుర్వంగ శివలింగం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ సాధన సంఘం జిల్లా అధ్యక్షుడు బర్రె సుదర్శన్, బట్టు నర్సింగ్ రావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని వారు విమర్శించారు. సమావేశంలో నాయకులు దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ, రొడ్డ అంజయ్య, బబ్బూరి పోశెట్టి, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

సమ్మె అణచివేతకు ప్రభుత్వం కుట్ర

భువనగిరి రూరల్ : న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సివిల్ సప్లై హమాలీలు చేపడుతున్న నిరవధిక సమ్మె సోమవారం నాటికి 7వ రోజుకు చేరింది. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. హమాలీలకు ఇఎస్ఐ కార్డు, రూ. 10వేల బోనస్ చెల్లించాలని 50సంవత్సరాలు నిండిన హమాలీలకు రూ. 3వేల పెన్షన్ , డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చొప్పరి సత్తయ్య,ముదిగొండ బస్వయ్య, పరుశరాములు పాల్గొన్నారు.

మునిసిపాలిటీకి చేరిన ట్రీగార్డ్స్

భువనగిరి టౌన్ : మునిసిపల్ పరిధిలో హరితహారంలో నాటిన మొక్కలన్నింటిని సంరక్షించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి రూ. 3లక్షల వ్యయంతో సమకూర్చిన 1500 ట్రిగార్డ్స్ సోమవారం మునిసిపాలిటీకి చేరాయి. త్వరలో వార్డుల వారిగా ట్రిగార్డ్స్‌ను అమరుస్తామని చైర్‌పర్సన్ సుర్వి లావణ్య, కమిషనర్ జి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.అలాగే ఇతర దాతల సహకారంతో త్వరలో మరిన్ని ట్రిగార్డ్స్‌ను సమకూర్చుకుని అన్ని మొక్కలకు ఏర్పాట్లు చేశామని తెలిపారు.

గుర్తింపు లేని పాఠశాలల్లో చేర్పించొద్దు

యాదాద్రి టౌన్ : అనుమతులు లేని పాఠశాలలో విద్యార్థులను చేర్పించరాదని సోమవారం ఎంఈవో వనం రాజరాములు ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని హోలీఫైత్ పాఠశాలకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వలేదని ఆయన తెలిపారు.

రసాభాసగా మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

- విపక్షాల వాగ్వాదం.. పాలకపక్షం మౌనం
- పని చేయలేని అధికారులు వెళ్లిపోవాలంటూ చైర్‌పర్సన్ ఆగ్రహం
- పలు సమస్యలపై నిలదీసిన కౌన్సిలర్లు


సమావేశంలో మాట్లాడుతున్న చైర్స్‌పర్సన్ లావణ్య

భువనగిరి టౌన్ : విపక్షాల వాగ్వాదం.. పాలకపక్షం మౌనం నడుమ భువనగిరి మునిసిపల్ కౌన్సిల్ సమావేశం సోమవారం జరిగింది. చైర్‌పర్సన్ సుర్వి లావణ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై విపక్షాలు నిలదీయగా స్పందించాల్సిన టీఆర్ఎస్ పాలక పక్షం సభ్యులు మౌనంగా ఉండడం గమనార్హం. అయితే అధికారుల తీరుపై చైర్‌పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పని చేయలేని అధికారులు బదిలీపై వెళ్లాలని అసహనం ప్రదర్శించారు. 'మీ చర్యలతో నేను సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి వస్తుంది' అని మండిపడ్డారు. అజెండాతో పాటు మునిసిపల్ ఆదాయ వ్యయాల పట్టికను జతపరచకపోవడంపై కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోతం శెట్టి మంజుల కౌన్సిల్ హాల్‌లో నేలపై బైఠాయించి నిరసన తెలిపారు. ఆమెకు మద్దతుగా విపక్ష సభ్యులు లేచినిలబడి మాట్లాడుతూ అక్రమాలను దాచుకునేందుకే ఆదాయ వ్యయాలను అధికారులు వెల్లడించడం లేదని ఆరోపించారు. కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి జోక్యం చేసుకుని సమావేశం ముగిసేలోపు వివరాలను వెల్లడిస్తామని తెలపడంతో వివాదం సద్దుమణిగింది. రెండు నీటి ట్యాంకుల కోసం రూ. 10 లక్షలు బడ్జెట్ కేటాయించడం వెనుక అవినీతి కోణం ఉందని, పనిచేయని కాంట్రాక్టర్లపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని, మృతి చెందిన కార్మికుల స్థానంలో కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించేందుకు భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారని బీజేపీ సభ్యుడు చందా మహేందర్ గుప్తా ఆరోపించారు. డిప్యూటేషన్లపై వెళ్లిన అధికారులను వెనక్కిరప్పించాలని డిమాండ్ చేశారు. అదే పార్టీకి చెందిన మరో సభ్యుడు పడమటి జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడుతూ కౌన్సిల్, అధికారుల మధ్య సమన్వయం లోపించిందని, విలువైన స్థలాలు కబ్జాకు గురవుతున్న నియంత్రించడంలో అధికారులు విఫలం చెందారన్నారు. దీంతో కమిషనర్ స్పందిస్తూ ట్యాంకర్ల డీజిల్ ప్రతిపాదనలు తగ్గిస్తామని, అన్ని పనులు నిబంధనల మేరకే జరుగుతున్నాయన్నారు. ఎల్ఈడీ లైట్ల ఏర్పాటులో నిర్లక్ష్యం నిలదీశారు. కాంగ్రెస్‌కు చెందిన యాట భారతమ్మ, పిట్టల సునిత స్వతంత్ర సభ్యురాలు నువ్వుల ప్రసన్న, బీజేపీ సభ్యులు పట్నం రోజ, సీహెచ్ సువర్ణ, వేముల భాగ్య, వెల్దుర్తి రఘునాథ్, సీపీఎం సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, టీడీపీ సభ్యుడు తాడూరి భిక్షపతి తదితరులు మాట్లాడుతూ అభివృద్ధి పనుల పర్యవేక్షణలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. పలు పనుల్లో నాణ్యత లోపించిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. కార్యక్రమాలపై ముందస్తు సమాచారం ఇవ్వడం లేదన్నారు. వార్డులలో సమస్యలు తిష్ట వేసిన పరిష్కరించేందుకు చైర్‌పర్సన్, యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. చివరగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నట్టు, అనవసర ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. 16 ఎజెండా అంశాలు ఆమోదం పొందాయి. సమావేశంలో వైస్ చైర్మన్ మహాలక్ష్మి, అధికారులు పట్టాభి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

మక్తానంతారం ప్రభుత్వ పాఠశాల ఆదర్శం

బీబీనగర్ : విద్యార్థుల నమోదు, నాణ్యమైన విద్యాబోధన అందించడంలో మక్తానంతారం ప్రభుత్వ పాఠశాల ఆదర్శంగా నిలుస్తోందని ఎంఈవో నాగవర్ధన్‌రెడ్డి అన్నారు. బీబీనగర్ మండలం మక్తానంతారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన పసులాలి రాంచందర్ సోమవారం ఉచితంగా టై, బెల్టులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను సహకరిస్తున్న గ్రామస్థులను అభినందించారు. గ్రామస్థుల కోరిక మేరకు పాఠశాలలో ఆంగ్లంలో బోధన ప్రారంభించి విజయవంతంగా విద్యాబోధన కొనసాగిస్తూ గ్రామస్థుల మన్ననలు చూరగొంటున్న ఇక్కడి ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆలేటి నాగమణి, ఉప సర్పంచ్ వెంకటేష్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎస్వీ.రామరాజు, దాత రాంచందర్, ఉపాధ్యాయులు మంజుల బాయి, విజయ్‌భాస్కర్ రెడ్డి, హేమలత, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


టై , బెల్టులు పంపిణీ చేస్తున్న ఎంఈవో నాగవర్ధన్‌రెడ్డి

ఉద్యోగ భద్రత కల్పించాలని ధర్నా

భువనగిరి కలెక్టరేట్ : సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ద్వారా పని చేయుచున్న కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్‌కో ఆర్డినేటర్, ఐఈఆర్‌పీ, కేజీబీవీ సిబ్బంది, సీఆర్‌పీ, పీటీఐ, మెస్సెంజర్ ఉద్యోగులకు పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు , ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14సంవత్సరాలుగా పని చేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కరువైందన్నారు. విద్యాశాఖకు వెన్నుముకలాగా పనిచేస్తున్న మాకు జీవో నెం14 ప్రకారం వేతనం అమలు చేసి అన్ని ప్రభుత్వ ఉద్యోగల మాదిరిగా సెలవులు అలవెన్స్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ అనితారామచంద్రన్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎర్రగొముల నాగార్జున్, సీఆర్పీలు పాల్గొన్నారు.

గొర్రెల కాపరుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : పైళ్ల

భువనగిరి రూరల్ : గొర్రెల కాపరుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో 12మంది గొర్రెకాపరులకు సోమవారం గొర్రెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలను పెంచుకుని ఉపాధి పొంది ఆర్థిక పరిపుష్టి సాధించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, సర్పంచ్ కొండ స్వామి, పశువైద్యాధికారి డాక్టర్ కె.శ్రీకాంత్, నాయకులు ఎస్.బీరుమల్లయ్య, పెంట నర్సింహ, అమరేందర్, మాకోలు సత్తయ్య, మల్లికార్జున్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.


గొర్రెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌ఎడ్డి

రాళ్లజనగాంలో హరితహారం

యాదాద్రి టౌన్ : మండల పరిధిలోని రాళ్లజనగాంలో ఎంపీడీవో సాంబశివరావు, జడ్పీటీసీ కర్రె కమలమ్మ సోమవారం హరిత హారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత మనదేనని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఏపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 1-8-2017

గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ
ఇండేన్ జూలై30 బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ కిలోకు 16, సొరకాయ8, టమాట54, చిక్కుడు40, క్యాప్సికం36, గోకరకాయ28, మిర్చి (లావు)65, మిర్చి (సన్న)46, క్యారెట్50, క్యాబేజీ10, బీన్నీస్40, బెండకాయ28, దొండకాయ18, పొట్లకాయ20, చామగడ్డ28, కాకరకాయ30, బీరకాయ28, ఆలుగడ్డ14, ఉల్లిగడ్డ14, కీర16, ఉల్లిపొరక14, వంకాయ22.

(భువనగిరి రూరల్)

సినిమాలు

భువనగిరి
ఓంకార్- వాసుకి
వసుంధర- ఫిదా
భద్రాద్రి - నిను కోరి
కేజేఆర్- గౌతమ్‌నంద

ప్రజావాణికి వినతుల వెల్లువ

భువనగిరి కలెక్టరేట్ : యాదాద్రి భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భూ సమస్యలు, పెన్షన్, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పలువురు కలెక్టర్ అనితారామచంద్రన్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. ఆమె వెంట జేసీ జి.రవి నాయక్‌తో పాటు డీఆర్వో మహేందర్‌రెడ్డి, డీఆర్‌డీఏ వెంకట్రావ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పాస్‌బుక్కు ఇప్పించాలి

- ఎం.జాన్‌బాబు, సౌత్ సెంట్రల్ రైల్వే మెంబర్

రాజాపేట మండలం పాముకుంట రెవెన్యూలోని సర్వే నెం 589లోని 15 గుంటల భూమికి సంబంధించిన పాస్‌బుక్కు ఇవ్వాలని దరఖాస్తు చేసి 6 నెలలు గడుస్తున్న సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. కలెక్టర్ జోక్యం చేసుకుని పాసు బుక్కు ఇప్పించి న్యాయం చేయాలి.

కౌలు రైతుల సమస్యలు పరిష్కరించండి

- తెలంగాణ వ్యకాస నాయకులు

కౌలు రైతులకు రుణాలు అందించి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మార్కెట్ కమిటీలో సహకార సంఘాల ద్వారా పంపిణీ చేయాలి. కౌలు రైతుల పంటల బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే సకాలంలో చెల్లించేలా కలెక్టర్ చొరవ తీసుకోవాలి.



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

పింఛన్ ఇప్పించండి



పుట్టుకతోనే వికలాంగుడైన నాకు 100 శాతం వైకల్యం ఉందని ప్రభుత్వ సర్టిఫికెటు ఉన్నప్పటికి 2016 ఆగస్టు నుంచి పెన్షన్ అందడం లేదు. సంవత్సర కాలం నుంచి అధికారుల చుట్టు తిరిగినా పింఛన్ రావట్లేదు. కలెక్టర్ జోక్యం చేసుకుని పింఛన్ ఇప్పించి ఆదుకోవాలి.

- జే.మల్లేశం, లింగోజిగూడెం(గ్రా), చౌటుప్పల్(మం)

ప్రభుత్వ సాయం అందలేదు



ఇద్దరు ఆడపిల్లలున్న వారికి బాలిక సంరక్షణ పథకం కింద ప్రభుత్వ సాయమందించాలని 2010లో దరఖాస్తు చేసుకున్నాం. కానీ ప్రభుత్వ పరంగా ఎటువంటి సాయమందలేదు. ఇద్దరు ఆడపిల్లలను చదివించడం భారంగా ఉంది. కలెక్టర్ జోక్యం చేసుకుని ప్రభుత్వ పరంగా వచ్చే బాలిక సంరక్షణ పథకం కింద డబ్బులు ఇప్పించాలి.

- ఎల్లంల నాగమణి, ఆర్‌బీనగర్, భువనగిరి

24గంటల విద్యుత్ వద్దని వినతి

రాజాపేట : 24గంటల విద్యుత్ వద్దని పేర్కొంటూ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సోమవా రం గ్రీవెన్స్‌లో నాయకులు ఫిర్యాదు చేశారు. నిరంతర విద్యుత్‌తో బోరుబావుల్లో నీటిమట్టం తగ్గిపోతుందని, బోరు మోటార్లు ఖాళీ పోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. 9గంటల విద్యుత్‌నే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్‌గౌడ్, తిరుమలేశ్, బాలయ్య తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ సేవలపై ప్రజలకు నమ్మకం కలిగించాలి

ఆంధ్రజ్యోతి- యాదాద్రి : తాము ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, సుదూర ప్రాంతాల నుంచి వచ్చి అర్జీలను సమర్పిస్తారని, అధికారులు వాటిపై ప్రత్యేక దృష్టిసారించి పరిష్కరించి, వారికి నమ్మకం కలిగించాలని కలెక్టర్ అనితారామచంద్రన్ కోరారు. సోమవారం ఆమె కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమంలో జేసీ రవినాయక్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సాయంత్రం అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రజావాణిలో వస్తున్న అర్జీలను ఆయా శాఖలు సత్వరమే పరిష్కరించాలని, మళ్లీ, మళ్లీ కార్యాలయం వరకు వచ్చే పరిస్థితి కల్పించవద్దన్నారు. శాఖల వారీగా ప్రజావాణి అర్జీల పురోగతిని సమీక్షించారు. హరిత హారం కార్యక్రమంపై సమీక్ష నిర్వహిస్తూ జిల్లా రాష్ట్రంలో 20 వ స్థానంలో ఉందన్నారు. అధికారులు ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాల మేరకు మొక్కలు నాటించాలని ఆదేశించారు. జిల్లాలో పోలీస్‌శాఖకు 1.50లక్షల మొక్కలు నాటడం లక్ష్యం కాగా 70వేల మొక్కలు నాటి ప్రథమస్థానంలో ఉన్నట్టుగా చెప్పారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత ఆయా శాఖలదేనని స్పష్టం చేశారు. సమావేశంలో డీఆర్‌డీవో వెంకట్రావ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.





పెరిగిన మొక్కలు పరిశీలిస్తున్న డీఎంవో సారిక

మార్కెట్‌లో హరితహారం మొక్కలను పరిశీలించిన జిల్లా అధికారి

ఆలేరు : ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో 2వ విడత హరితహారంలో నాటిన మొక్కలను జిల్లా మార్కెటింగ్ అధికారిణి బి.సారిక సోమవారం పరిశీలించారు. మార్కెట్ యార్డులో 300మొక్కలను నాటగా అవి ఎత్తుగా పెరగడంపై సంతృప్తి వ్యక్తంచేశారు. 3వ విడతలో మరిన్ని మొక్కలు నాటి సరంక్షించాలని సిబ్బందికి సూచిం చారు. అంతకుముందు మార్కెట్ కార్యాలయంలో జరిగిన మార్కెట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ సభకు హాజరై శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సుమలత, వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, సూపరింటెండెంట్ కిషన్‌రెడ్డి, డైరెక్టర్లు ఇందిర, నర్సయ్య, వెంకటేశ్, రాములునాయక్ పాల్గొన్నారు.

శివాలయంలో అన్నపూజ

భువనగిరి రూరల్ : పట్టణ శివారులోని పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో శ్రావణ సోమవారం ప్రత్యేక పూజ లు జరిగాయి. సోమేశ్వరుడికి అన్నపూజ నిర్వహించారు. భువనేశ్వరీ దేవీ ఆలయంలో కుంకుమార్చనలు జరిపారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ క్రిష్ణప్రియ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ ఇరుకుల్ల రామకృష్ణ, సభ్యులు పాలకుర్తి వేణుమాధవ్, కంచనపల్లి సుజాత, మణికంఠకుమార్ గౌడ్, గౌళీకార్ కిషన్, అరూరు కిరణ్‌కుమార్, కాలేరు లక్ష్మణ్, మంచాల ప్రభాకర్, గట్టు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వర్షం లేక ఎండుతున్న పంటలు

రాజాపేట : మండలంలో వరుణుడు కరుణించకపోవడంతో ఖరీఫ్ లో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి. మండలంలో రోహిణి కార్తెలో కురిసిన వర్షాలకు రైతులు మొక్కజొన్న పత్తి, కంది సాగు చేశారు. ఈ ఖరీఫ్‌లో పత్తి, మొక్కజొన్న సాగు పెరిగింది. కాగా గత 20 రోజులుగా వర్షాలు లేకపోవడంతో మొక్కజొన్న, పత్తి నీరందక వాలిపోతున్నాయి. బోరు బావుల్లో నీటి మట్టం రోజురోజుకు తగ్గిపోతుంది. దీనికి తోడు ప్రభుత్వం 24గంటల విద్యుత్ సరఫరా చేస్తుండడంతో భూమిలోని నీరంతా వృధాగా పోతుంది. దీంతో బోర్లు వట్టిపోతున్నాయి. బోర్ల కింద సాగు చేసిన వరి పొలాలు ఎండిపోతున్నాయి. మండలంలోని బూరుగుపల్లి, బొందుగుల, రాజాపేట, పారుపల్లి, పుట్టగూడెం, సింగారం, చల్లూరు గ్రామాల్లో పంటలు ఎండిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.



వాడుబట్టిన మొక్కజొన్న పంట

గొర్రెలను సరఫరా చేసే కాంట్రాక్టును రద్దు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జక్కలి అయిలయ్య


చౌటుప్పల్ రూరల్ : గొల్ల కుర్మలకు ప్రభుత్వం పంపిణీ చేసే సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి జక్కలి అయిలయ్య అన్నారు. మండలంలోని లక్కారం గ్రామంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాకు గొర్రెలను ట్రాన్స్‌పోర్ట్ చేసే కాంట్రాక్టర్ కృష్ణంరాజుతో అధికారులు, టీఆర్ఎస్ నాయకులు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. అనారోగ్యానికి గురైన, నాసిరకం గొర్రెలను అందిస్తున్నారని ఆరోపించారు. నెల్లూరు జిల్లా గూడూరు సంతలో ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ కృష్ణంరాజు రెండు లారీల్లో వచ్చే గొర్రెలను ఒకే లారీలో తీసుకొస్తున్నాడని, దీంతో ఒత్తిడికి గురై అనేక గొర్రెలు చనిపోతున్నాయని తెలిపారు. ట్రాన్స్‌పోర్టు చార్జీలు మాత్రం రెండు లారీలకు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి మేలు రకమైన గొర్రెలను రైతుల వద్ద తీసుకొని సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్‌ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గ్యార కిష్టయ్య, టీడీపీ జిల్లా కార్యదర్శి గుమ్మడి గోవర్ధన్ రెడ్డి, నాయకులు నల్ల అంజయ్య, చిలువేరు నర్సింహ, పాశం రఘుపతి, గుండెబోయిన నర్సింహ, జాజుల శ్రీనివాస్‌గౌడ్, గోపగోని యాదయ్య, శేఖర్, మార్గం శివ కుమార్, నర్సింహ పాల్గొన్నారు.

మినీ లోకం



మంచి మాట

సాఫీగా సాగిపోయే జీవితం కోసం ప్రార్థించకు, తట్టుకొని నిలబడే బలం కోసం ప్రార్థించు...



● బ్రూస్‌లీ



సమావేశంలో మాట్లాడుతున్న కోట్యానాయక్

గిరిజన తండాలు పంచాయతీలుగా జీవో జారీ చేయాలి

● లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బూక్యా కోట్యానాయక్

భువనగిరి క్రైం : రాష్ట్రంలోని 500 జనాభాగల గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించి, వెంటనే జీవో జారీ చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బూక్యా కోట్యానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భువనగిరిలో సోమవారం నిర్వహించిన ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మేమెంత మందిమి ఉన్నామో.. మాకు అంత వాటా ఇవ్వాలని కోరారు. గిరిజనులకు 12శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. లంబాడిల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడానికి త్వరలోనే కార్యచరణ ప్రకటిస్తామని, యాదాద్రి భువనగిరి జిల్లా సదస్సు త్వరలోనే నిర్వహిస్తామని ప్రకటించారు. సమావేశంలో జిల్లా ఇంచార్జ్జి బానోతు భాస్కర్ నాయక్, బానోతు రాజేందర్ నాయక్, అనిల్, సునీల్, దేవేందర్, నవీన్ నాయక్, రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల గడువు పొడిగింపు

తుర్కపల్లి : 2017-18 సంవత్సరానికిగాను షెడ్యూల్ కులంల కార్యాచరణ ప్రణాళిక ద్వారా వివిధ పథకంల కింద సబ్సిడీ రుణాలు పొందేందుకు అభ్యర్థుల దరఖాస్తులను ఆన్‌లైన్ ఫర్ ఈఎస్ఎస్ రిజిస్ట్రేషన్‌లో ఈనెల 15వరకు పొడగించినట్టు ఎంపీడీవో జలందర్ రెడ్డి తెలిపారు.

మన గొర్రెలు మనకే...



గుంటూరు, ప్రకాశం జిల్లాలో బోగస్ రైతు ఖాతాలు
లక్షలు వెనకేసుకుంటున్న దళారులు, పశువైద్యులు
దేవరకొండ డివిజన్‌లో జోరుగా దందా
ఏసీబీ దిగితేనే వాస్తవాలు వెలుగులోకి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

మన రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి బహిరంగ మార్కెట్‌లో మనకే విక్రయించిన తరహాలో గొర్రెల పథకాన్నీ పక్కదారి పట్టిస్తున్నారు. యాదవులను ఆర్థికంగా బలోపేతం చేస్తూ మాంసం ఉత్పత్తుల్లో రాష్ట్రాన్ని ముందుంచాలన్న సర్కారు తపన పశువైద్యులకు, దళాలరులకు కాసుల వర్షం కురిపిస్తోంది. ప్రభుత్వ సాయం భారీగా ఉండటంతో లబ్ధిదారులు ఎంతో కొంత ఇచ్చేందుకు ముందుకు వస్తుండటం, కేటాయించిన జిల్లాల్లో గొర్రెల కొరత ఉండటంతో రీసైక్లింగ్ వ్యవహారానికి తెరలేచింది. సరిహద్దు జిల్లా, వ్యాపార పరిచయాలతో గుంటూరు, ప్రకాశం జిల్లాలో బోగస్ రైతులను సృష్టించారు. దేవరకొండ డివిజన్‌లోని గొర్రెలను తక్కువ ధరకు కొనుగోలు చేసి పక్క రాష్ట్రంలో కొనుగోలు చేసినట్టు రికార్డులు సృష్టించడంతో సర్కారు సొమ్ము భారీగా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తోంది. దళారులు, వైద్యుల చేతివాటం ఎక్కువ కావడంతో ఆ మేరకు గుంపులో చిన్నపిల్లలు సైతం చేరుతున్నాయి. ఉచితంగా వచ్చేది కావడంతో లబ్ధిదారులు ప్రశ్నించకపోవడంతో దీనికి అడ్డులేకుండా పోయింది. ఏసీబీ రంగంలోకి దిగితేనే వాస్తవాలు బయటికి వస్తాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

స్థానిక దళారులదే కీలక పాత్ర

దేవరకొండ డివిజన్‌లో గొర్రెల పెంపకం, బేరం చేసే కొందరు దళారులు ఈ కుంభకోణానికి శ్రీకారం చుట్టగా పశువైద్యుల అండతో నిరాటంకంగా సాగుతోంది. నల్లగొండ జిల్లాకు గొర్రెల కొనుగోలుకు గుంటూరు, ప్రకాశం జిల్లాలను ప్రభుత్వం కేటాయించింది. దేవరకొండ ప్రాంతానికి చెందిన దళారులు కృష్ణా నదిని దాటితే గుంటూరు జిల్లాకు వెళ్తారు. అక్కడ గొర్రెలను మేపడం, కొనుగోలు వ్యవహారాలు దశాబ్దాలుగా సాగుతోంది. అక్కడి రైతులు మన జిల్లాలోని కృష్ణపట్టె ప్రాంతానికి రావడం పరిపాటి. ఇది ఓ భాగమైతే యాదవులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క యాదవ కుటుంబ సభ్యుడికి 20 ఆడ గొర్రెలు, ఒక పొట్టేలుతో ఒక యూనిట్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ యూనిట్ ధర రూ.లక్ష 20వేలు కాగా, అందులో రూ.31 వేలు లబ్ధిదారుడు భరించాల్సి ఉండగా, మిగిలినది ప్రభుత్వం ఏక మొత్తంగా ఇస్తుంది. గ్రామ సొసైటీల్లో సభ్యులు రిజిష్టర్ చేసుకోగా, డ్రా పద్ధతిన లబ్ధిదారులను ఖరారు చేస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన పథకంతో గుంటూరు, ప్రకాశం జిల్లాలో గొర్రెలకు విపరీతంగా డిమాండ్ ఏర్పడింది. అక్కడ అంత సులభంగా గొర్రెలు దొరికే పరిస్థితి లేదు. దీంతో మన జిల్లాకు చెందిన దళారులు కొత్త ఎత్తు వేశారు. స్థానికంగా ఉన్న గొర్రెలను తక్కువ ధరకు కొనుగోలు చేసి, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని రైతులకు చేరవేస్తున్నారు. అక్కడ బోగస్ రైతులను సృష్టించారు. వారికి ఎలాంటి గొర్రెలు లేకపోయినా మన దగ్గర కొన్నవే వారివిగా చూపారు. వారికి బ్యాంక్ అకౌంట్లు సృష్టించి, ఆధార్ కార్డులు సేకరించి అవసరమైన ప్రక్రియ అంతా పకడ్బందీగా పూర్తి చేశారు. ముందే వాటాలు మాట్లాడుకున్న డాక్టర్లు, దళారులు ఏం చక్కా వెళ్లడం, కొనుగోలు ప్రక్రియ చకచకా ముగించుకోవడం, వాటాలు పంచుకోవడం, మన గొర్రెలనే తిరిగి మన రైతులకే అప్పగించడం జరుగుతోంది.

లక్షలు వెనకేసుకుంటున్న దళారులు, పశువైద్యులు

ఈ వ్యవహారం భారీగా జరుగుతుండటంతో దళారులు, పశువైద్యులు లక్షల్లో వెనకేసుకుంటున్నారు. ఒక్కో యూనిట్ మీద పశువైద్యులు, దళారులు కనీసంగా రూ.8వేల నుంచి రూ.15వేల వరకు పంచుకుంటున్నారు. దళారులు చూపించిన గొర్రెలను గుడ్డిగా ఆమోదించడం, కనీసంగా 8 నెలల వయసు ఉండాలన్న నిబంధనను పక్కకు పెట్టి ఆరు నెల వయసున్న పిల్లలను గుంపులో కలిపేస్తున్నారు. యూనిట్‌లో పిల్లల సంఖ్య పెరిగే కొద్దీ దళారులు, వైద్యులకు మిగులుబాటు పెరుగుతుంది. ఇది ఒక భాగమైతే వైద్యులకు కొనుగోలు చేసి లబ్ధిదారులు పంపిణీ చేసినందుకు గ్రామ సొసైటీ నుంచి రూ.40 వేల చొప్పున అధ్యక్షులు ముట్టజెబుతున్నారు. దీంతో దేవరకొండ డివిజన్‌లో వైద్యులు కొత్త కార్లు కొనుగోలు చేసి దావత్‌లు చేస్తుండటంతో స్థానికులు అవాక్కవుతున్నారు. నాబార్డు కింద రూ.2 లక్షలతో గొర్రెల షెడ్ల నిర్మాణ పథకం రాగా, దేవరకొండ డివిజన్‌లోని ఓ పశువైద్యుడు గతంతో భారీగా దుర్వినియోగం చేశారు. సర్వీసులో చేరిన కొద్ది సంవత్సరాలకే ఆయన చేతి వాటం తట్టుకోలేక లబ్ధిదారులు గత కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, నాబార్డు ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. దీంతో చేసేది లేక సదరు వైద్యుడు లబ్ధిదారుల చేతులు పట్టుకొని వారికి చెందాల్సిన మొత్తాన్ని ప్రైవేటు పంచాయతీలో సెటిల్ చేసుకొని కుంభకోణం బయటికి రాకుండా జాగ్రత్త పడ్డారు. సదరు ప్రబుద్ధుడే తాజాగా, గొర్రెల కుంభకోణంలో జోరు చూపుతుండటంతో స్థానికులు అవాక్కవుతున్నారు.

ఏసీబీ రంగంలోకి దిగితేనే...

ఏసీబీ రంగంలోకి దిగితేనే కుంభకోణం మూలాలు కదులుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అక్కడి రైతుల బ్యాంక్ అకౌంట్లు, ఆధార్ వివరాలు తీసుకుంటే వారి చరిత్ర మొత్తం బయటికి వస్తుంది. వారిని అదుపులోకి తీసుకొని లోతుగా విచారిస్తే ఇక్కడి దళారులు, వైద్యుల వ్యవహారం పూసగుచ్చినట్టు చెప్పే అవకాశాలు ఉన్నాయి. స్థానిక గొర్రెలను కొనుగోలు చేస్తే రాష్ట్రంలో గొర్రెల సంపద పెరగదు. అంతేగాక అవినీతికి ఆస్కారం ఉంటుంది. గొర్రెలు వాస్తవ లబ్ధిదారులకు చేరవన్న యోచనతోనే ప్రభుత్వం ఇతర రాష్ట్రాల్లోని జిల్లాలోనే కొనుగోలు చేయాలన్న నిబంధన విధించింది. గొర్రెల కొనుగోలు అంతా ఆన్‌లైన్‌లో జరిగితేనే అక్రమాలకు అవకాశం ఉండదని అక్కడి వారి బ్యాంక్ అకౌంట్, ఆధార్ వివరాలు ఉండాలని షరతు పెట్టింది. సర్కారు ప్రయత్నాలకు స్థానిక దళారులు, వైద్యులు గండికొడుతున్నారు. ఇతర పథకాల మాదిరిగా దీన్ని సైతం దారి మళ్లించడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

డ్రైవింగ్ వృత్తి బాధ్యతాయుతమైంది





కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి జిల్లా ఆర్టీసీ డ్రైవర్లు, మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

● కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

నల్లగొండ అర్బన్: డ్రైవింగ్ వృత్తి బాధ్యతాయుతమైందని కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ అన్నారు. సోమవారం నల్లగొండ ఆర్టీసీ డిపోలో ప్రమాద నివారణ వారోత్సవాల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీ డ్రైవర్లు ప్రమాదాలు జరగకుండా డ్రైవింగ్ చేసి ప్రయాణికులను సురక్షితంగా గమ్యాలకు చేర్చడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. డ్రైవింగ్ చేసేప్పుడు ఏకాగ్రత పాటించాలని, మనలను మనం కాపాడుకుంటూ ఎదురుగా వచ్చే వారి వాహనాలను గమనిస్తూ ముందుకు సాగాలని సూచించారు. డ్రైవర్లు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా 10 నిముషాలు ఆలస్యమైనా సరే ప్రమాదాలు జరగకుండా వాహనాన్ని నడపాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు చికిత్స చేయించుకోవాలని, యువత, యోగా, మెడిటేషన్ వాటిని అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఆర్ఎం విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆర్టీసీ రోడ్డు భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితమైందని, ప్రజలు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఆర్టీసీలో ప్రమాదాల సంఖ్య ఏటేటా తగ్గుముఖం పడుతుందన్నారు. ప్రతి రోజూ సుమారు 3లక్షల మంది ప్రయాణికులను ఆర్టీసీ బస్సులు సురక్షిత గమ్యాలకు చేరవేస్తున్నాయన్నారు. ప్రమాదాలు చోటుచేసుకోకుండా డ్రైవింగ్ చేసిన ఉమ్మడి జిల్లాకు చెందిన డ్రైవర్లకు ఈ సందర్భంగా కలెక్టర్ అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. సమావేశంలో డీవీఎం మధుసూదన్, డిపో మేనేజర్ సురేష్‌కుమార్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్రమాదరహితంగా విధులు నిర్వహించిన డ్రైవర్లకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న కలెక్టర్

జడ్పీలో కొత్త ఎత్తులు!

● హెచ్ఆర్ఏ రికవరీ కాకుండా కొత్త యత్నాలు

● ప్రజాప్రతినిధి కోటాలో ఉన్నామంటూ బుకాయింపు


నల్లగొండ: జిల్లా పరిషత్‌లో హెచ్ఆర్ఏ (ఇంటి అద్దె భత్యం) దుర్వినియోగంపై చర్యలకు ఉన్నతాధికారులు సమాయత్తమవుతుండగా, ఏళ్లుగా సాగిన ఈ వ్యవహారంలో భాగస్వామ్యమైన అధికారులు అప్రమత్తమైనట్లు తెలిసింది. ఎట్టి పరిస్థితుల్లో హెచ్ఆర్ఏ అక్రమంగా తీసుకున్నట్లు రికార్డుల్లో ఉండకుండా, విచారణ వరకు ఈ విషయం రాకుండా సదరు అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలిసింది. వారు తప్పించుకునే ప్రయత్నాల్లో భాగంగా కీలకమైన ఓ ప్రజాప్రతినిధి కోటాలో ఉన్న క్వార్టర్‌లో బస చేస్తున్నట్లు బుకాయించే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న ఆ ప్రజాప్రతినిధి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడమే గాక తక్షణమే క్వార్టర్ ఖాళీ చేయించేలా అధికారులు, ఉద్యోగులకు మౌఖిక ఆదేశాలిచ్చినట్లు వినికిడి. దీంతో చేసిన తప్పు ఒప్పుకోకుండా, దుర్వినియోగం చేసిన డబ్బు కట్టకుండా వేస్తున్న ఎత్తులపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో పనిచేసిన అధికారులు కూడా హెచ్ఆర్ఏను జేబుల్లో వేసుకొని ప్రభుత్వ భవనాన్ని ఉచితంగా వినియోగించుకొని వెళ్లారు. ప్రస్తుతం పనిచేస్తున్న అధికారులు కూడా హెచ్ఆర్ఏ కట్ చేయకుండా ఉచితంగా సౌకర్యాలు పొందుతున్నారు. దీంతో లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు గండి పడుతోంది. ప్రభుత్వ క్వార్టర్‌లో ఎప్పటి నుంచి ఏయే అధికారి ఉండిపోయారు, ఆ అధికారి హెచ్ఆర్ఏ కట్ చేశారు, లేక డ్రా చేశారా అనే దానిపై ఉన్నతాధికారులు విచారణకు పురమాయించినట్లు తెలిసింది. ఈ అక్రమాల తతంగంలో ఎవరున్నప్పటికీ ఉపేక్షించకుండా చర్యలు తీసుకునేందుకు చైర్మన్ నేనావత్ బాలు నాయక్ కూడా ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే భవనంలో ఎవరూ ఉచితంగా ఉండకుండా ఆదేశాలివ్వడంతోపాటు హెచ్ఆర్ఏ కట్ చేసేలా అధికారులకు సూచనలు కూడా జారీ చేసినట్లు తెలిసింది. ప్రభుత్వ ధనాన్ని ఎవరు దుర్వినియోగం చేసినా చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని చైర్మన్ ఘాటుగానే స్పందించినట్లు సమాచారం. ఒకటి రెండు రోజుల్లో ఈ విషయంపై స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం



నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)

ప్రస్తుతం : 500.80 (అడుగులు) (116.57 టీఎంసీలు)

నీటి విడుదల

ఎడమ కాల్వ : నిల్

కుడి కాల్వ : నిల్

జలవిద్యుత్ కేంద్రం : నిల్


ఎస్ఎల్‌బీసీ : 400 క్యూసెక్కులు

అవుట్ ఫ్లో : 400 క్యూసెక్కులు

ఇన్‌ఫ్లో : నిల్

శ్రీశైలం నీటిమట్టం : 777.80 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు

ప్రస్తుతం : 632.70 అడుగులు

ఇన్‌ఫ్లో : నిల్

అవుట్ ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు

ప్రస్తుత నీటి నిల్వ : 3.20 టీఎంసీలు

ఇన్‌ఫ్లో : నిల్

అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21అడుగులు కాగా, 20.6 అడుగులుగా నమోదైంది.



తప్పనున్న పొగ తిప్పలు

● గ్యాస్‌లేని నిరుపేద కుటుంబాలన్నింటికీ దీపం కనెక్షన్లు

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

గ్యాస్ కనెక్షన్ లేక.. కట్టెల పొయ్యిమీద వంట చేస్తున్న పేద కుటుంబాల్లో దీపం వెలుగులు రానున్నాయి. ఆహార భద్రత కార్డు కలిగి గ్యాస్ కనెక్షన్‌లేని ప్రతి కుటుంబానికి దీపం పథకం అందనుంది. ఈ మేరకు దీపం పథకంలో అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు నుంచి, మంజూరు వరకు నిబంధనలు సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీపం పథకం లబ్ధిదారుల ఎంపికకు గతంలో ఇన్ చార్జి మంత్రుల అనుమతి తప్పనిసరిగా ఉండేది. దీంతో లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం కారణంగా మంజూరు ప్రక్రియ నత్తనడకన సాగుతుండేది. ఈ ఆలస్యాన్ని నివారించడానికి ఇక నుంచి దీపం పథకం మంజూరు అధికారం జిల్లా కలెక్టర్లకే అప్పగిస్తూ నిబంధనలు సవరించారు. అదే విధంగా అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు బాధ్యతలను కూడా ఎంపీడీవోల నుంచి తప్పించి రెవెన్యూ శాఖకు చెందిన తహసీల్దార్లు, పౌర సరఫరాల శాఖకు అప్పగిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి గ్యాస్ కనెక్షన్ లేని ప్రతి కుటుంబానికి సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన యూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయడమే కాకుండా అదనంగా దీపం కనెక్షన్లు మంజూరు చేయడం ద్వారా రాష్ట్రాన్ని పొగలేని రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్టుగా తెలుస్తోంది.

గ్యాస్‌లేని కుటుంబాలకు దీపం కనెక్షన్లు

ప్రభుత్వం ప్రతి ఏటా దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తోంది. ప్రతి జిల్లాకు పరిమిత సంఖ్యలో యూనిట్లు కేటాయిస్తుండటంతో మంజూరులో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. అర్హులైన లబ్ధిదారులను కాదని.. పలుకుబడి.. పైరవీలు గల కుటుంబాలే ముందు వరుసలో ఉంటున్నాయి. దీంతో ఆర్థిక స్థోమత లేని వేలాది కుటుంబాలు గ్యాస్ కనెక్షన్‌లేక.. కట్టెల పొయ్యిలు, కిరోసిన్ స్టౌవ్‌లను వినియోగించి వంటలు చేసుకుంటున్నారు. దీంతో మహిళలకు ఆరోగ్య సమస్యలు తలెత్తడమే కాకుండా వంట చెరుకు కోసం చెట్లను నరకడం వంటి చర్యలతో పర్యావరణం దెబ్బతింటోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆహార భద్రత కార్డుల జారీ ప్రకారం 2లక్షల 4వేల 414 కుటుంబాలు దారిద్ర్యరేఖకు దిగువన.. దీపం పథకానికి అర్హులై ఉన్నారు. జిల్లాలో దీపం పథకంలో ఇప్పటి వరకు 17 గ్యాస్ ఏజెన్సీల పరిధిలో 31,866 మందికి దీపం పథకం కింద ప్రభుత్వం గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశారు. ఇంకా అర్హులైన వేలాది మంది దీపం పథకంలో గ్యాస్ కనెక్షన్ల కోసం నిరీక్షిస్తున్నారు. అయితే పొగలేని పొయ్యిల రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు గ్యాస్ కనెక్షన్‌లేని అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి దీపం పథకం వర్తింప చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రంలోని గ్యాస్ కనెక్షన్ల గణంకాల పరిశీలన ప్రకారం 20 లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడం ద్వారా గ్యాస్ కనెక్షన్లు లేని కుటుంబం ఉండకపోవచ్చునని భావిస్తున్నారు.

లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్ల కోసం దీపం పథకం కింద 9.12లక్షల యూనిట్లు మంజూరు చేసింది. ఇందుకోసం రూ.96.74 కోట్లు చమురు సంస్థలకు కేంద్రం విడుదల చేసింది. ఈ నిధుల ప్రకారం 6లక్షల 4వేల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడానికి అవకాశం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు 4లక్షల 65వేల కనెక్షన్లు మాత్రమే మంజూరు చేశారు. ఇంకా 1.39 లక్షల కనెక్షన్లకు అవకాశం ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో అర్హుల ఎంపికలో నిబంధనల కారణంగా తీవ్ర జాప్యం జరుగుతోందని ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయడానికి తహసీల్దార్లకు బాధ్యతలు అప్పగిస్తూ నిబంధనలు సవరించారు. దీపం పథకంలో లబ్ధిదారుల ఎంపికకు ఆహార భద్రత కార్డును ప్రాతిపదికగా చేసుకోనున్నారు. రేషన్ కార్డు కలిగి ఉండి గ్యాస్ కనెక్షన్ లేని వారికి పథకాన్ని మంజూరు చేయాలి. అయితే గతంలో ఆ లబ్ధిదారులు దీపం పథకంలో గ్యాస్ కనెక్షన్ పొందలేదని క్షేత్రస్థాయిలో నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. లబ్ధిదారుల ఆధార్ కార్డును సేకరించి.. పౌర సరఫరాల శాఖ వద్ద గల రికార్డులతో సరిపోల్చుకుని ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల సంఖ్య ఎక్కువగా ఉన్నపక్షంలో సాధారణ కోటా నుంచి కూడా వారికి కనెక్షన్ల మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే దీపం పథకంలో ప్రతి కనెక్షన్‌ను మహిళల పేరుతోనే మంజూరు చేయనున్నారు. అదే విధంగా ఆయా పరిధిలోని చమురు సంస్థల వద్ద అందుబాటులోని కనెక్షన్ల ఆధారంగానే దీపం పథకం కనెక్షన్లు మంజూరు చేసేవారు. అయితే ఏ సంస్థ వద్ద అందుబాటులో ఉంటే ఆ సంస్థకే గ్యాస్ కనెక్షన్లు కేటాయించాలని నిర్ణయించారు.

స్తంభోద్భవుడికి శాస్త్రోక్తంగా స్వాతి పూజలు

● హరిహరులకు విశేష పూజలు

● 5 నుంచి పాతగుట్టలో పవిత్రోత్సవాలు

● శాస్త్రోక్తంగా నారాయణ అష్టాక్షరీ హోమం

యాదాద్రి టౌన్ : స్తంభోద్భవుడు యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి సోమవారం స్వాతి జన్మనక్షత్రం పురస్కరించుకొని అష్టోత్తర శతఘటాభిషేక పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. సుప్రభాతంతో స్వయంభువులను మేల్కొల్పిన అర్చకులు బాలాలయంలో కవచమూర్తులకు హారతి నివేదనలు చేశారు. ఆలయ మండపంలో 108 కలశాలను ఏర్పాటు చేసి హోమ పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను 108 కలశాలతో అభిషేకించి తులసి దళాలు, సువర్ణ పుష్పాలతో అర్చించారు. యాదాద్రిక్షేత్ర మహ్యాత్మ్యాన్ని దేవస్థాన స్థానాచార్యులు భక్తులకు వివరించారు. స్వామి జన్మనక్షత్రం స్వాతిని పురస్కరించుకొని భక్తులు, స్థానికులు గిరిప్రదక్షణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ విశేష పూజాపర్వాలను దేవస్థాన ప్రధానార్చకులు కారంపూడి నరసింహాచార్యులు, ఉపప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, అర్చక బృందం నిర్వహించగా ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి దంపతులు, పర్యవేక్షకులు సంద్ర మల్లేశం, పాల్గొన్నారు. అదేవిధంగా పాతగుట్ట ఆలయంలో స్వాతి జన్మనక్షత్రం సందర్భంగా విశేష పూజలు జరిగాయి. స్వయంభువులకు అభిషేకించి తులసి దళాలతో అర్చనలు చేశారు.



కలశాలకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



స్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు



అయుత శ్రీ మహావిష్ణు యాగ పూజల్లో పాల్గొన్న త్రిదండి వ్రతధర జీయర్‌స్వామి

హరిహరులకు విశేష పూజలు

యాదాద్రిలో సోమవారం సందర్భంగా హరిహరులకు విశేష పూజలు కొనసాగాయి. శ్రీ వైష్ణవ సంప్రదాయ పరంగా బాలాయంలో, స్మార్త పద్ధతిలో శివాలయంలో పూజలు నిర్వహించారు. బాలాలయంలో నిత్య కైంకర్యాలు చేపట్టిన అర్చకులు ఉత్సవమూర్తులను దివ్యమనోహరంగా అలంకరించి గజవాహన సేవ నిర్వహించి నిత్య కల్యాణ పర్వాలను ఆగమ శాస్త్రరీతిలో జరిపారు. ఆలయంలో అష్టోత్తరం కొనసాగింది. వ్రత మండపంలో సత్యనారాయణస్వామి వ్రతపూజలు సంప్రదాయరీతిలో జరిగాయి. కొండపైన శివ ఉపాలయంలోని చరమూర్తులను అభిషేకించి బిల్వపత్రాలతో అర్చించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అష్టోత్తర పూజల్లో భక్తులు పాల్గొన్నారు. స్వామికి సోమవారం భక్తుల నుంచి రూ.9,45,835 ఆదాయం సమకూరింది.

రేపటి నుంచి యాదాద్రిలో పవిత్రోత్సవాలు

యాదాద్రి క్షేత్రంలో ఆగస్టు 2 బుధవారం నుంచి మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు కొనసాగుతాయని, మూడు రోజుల పాటు భక్తులు నిర్వహించుకునే మొక్కు కల్యాణోత్సవాలు, బ్రహ్మోత్సవాలు, సుదర్శన హోమ పూజలు రద్దు చేసినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.

5 నుంచి పాతగుట్టలో పవిత్రోత్సవాలు

యాదాద్రి దేవస్థాన అనుబంధ ఆలయమైన పాతగుట్టలో ఆగస్టు 5 నుంచి 7 వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ పవిత్రోత్సవాల సమయంలో మూడు రోజుల పాటు భక్తులు నిర్వహించుకుని మొక్కుకల్యాణోత్సవాలు, బహ్మోత్సవాలు నిలిపివేయనున్నట్లు, ఈ ఉత్సవాల నిర్వహణకు ప్రధానార్చకుడు కారంపూడి నరసింహాచార్యులు, ఉపప్రధానార్చకుడు కాండూరి వెంకటాచార్యులను, నియమించినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.

నేడు హుండీ లెక్కింపులు

స్వామికి భక్తులు హుండీల్లో కానుకలుగా సమర్పించిన నగదు, నగల లెక్కింపులు బాలాలయ కల్యాణమండపంలో నిర్వహించనున్నట్టు దేవస్థాన అధికారులు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులు ఉదయం 8.00 గంటల నుంచి కొనసాగుతాయని పేర్కొన్నారు.

శాస్త్రోక్తంగా నారాయణ అష్టాక్షరీ హోమం

స్వామి సన్నిధిలో కొండకింద పాత జడ్పీ హైస్కూల్ మైదానంలో సోమవారం అయుత శ్రీ మహావిష్ణుయాగంలో భాగంగా నారాయణ అష్టాక్షరీ జపం, హోమ పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. యాగశాల మండపంలో రుత్వికులు వేద పారాయణాలు, మూలమంత్ర జప పఠనం చేశారు. ఈ విశేష పూజలను యాజ్ఞీకస్వామి రాజశేఖరశర్మ, అయ్యప్పశర్మ నిర్వహించగా యాగకర్త కేసాప్రగడ హరిహరహరనాథశర్మ, త్రిదండి వ్రతధర జీయర్‌స్వామి, దివ్య ఆస్ట్రో సెంటర్ వ్యవస్థాపకురాలు దివ్యవెంకటరమణ, కేహెచ్‌ఎస్ సేవా ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కౌలు రైతులకు బ్యాంకులు రుణాలు అందించాలి : రైతుసంఘం

రామన్నపేట: కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి బ్యాంక్‌ల్లో రుణాలు ఇవ్వాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి కోరారు. సోమవారం రామన్నపేటలో జరిగిన రైతుసంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హత ఉన్న కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చి బ్యాంక్ ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తున్నామన్న ప్రకటనల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. ఆచరణలో బ్యాంక్‌లు కౌలు రైతులకు అర్హత కార్డులు గానీ, లోన్‌లు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి కౌలు రైతులకు గుర్తింపుకార్డులు ఇచ్చి బ్యాంక్‌రుణాలు అందించాలన్నారు. సమావేశంలో మీర్ ఖాజాఅలీ, కల్లూరి నగేష్,కూనూరు ముత్తయ్య, గాదె నరేందర్, సిలువేరు సత్తయ్య, ఎస్‌కె మజీద్, డి.నర్సింహ, పి.మల్లయ్య పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే టీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయం : కూసుకుంట్ల



చౌటుప్పల్‌లో కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

సంస్థాన్‌నారాయణపురం : ప్రజాసంక్షేమమే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో సోమవారం కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 59 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా జరిగిన సభలో కూసుకుంట్ల మాట్లాడుతూ పేదింట్లో ఆడపిల్లల పెళ్లిలు భారం కాకూడదని ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టి ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు. అన్నివర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమపథకాలను ప్రవేశ పెడుతున్నారని వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవో సూరజ్‌కుమార్, జడ్పీటీసీ బొల్ల శివశంకర్, ఎంపీపీ వాంకుడోతు బుజ్జి, తహసీల్దార్ శ్రీనివాస్‌కుమార్, ఎంపీడీవో సరస్వతి, సర్పంచ్‌లు ఏర్పుల అంజమ్మ, నల్లగొండ కళమ్మ, కొనెరెడ్డి సుగుణమ్మ, సీహెచ్ నర్సింహ, ఎంపీటీసీలు కత్తుల లక్ష్మయ్య, వడ్డేపల్లి గోపమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

చౌటుప్పల్ టౌన్: పేదల కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు కల్యాణ లక్ష్మి పథకం ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో సోమవారం 33కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, 4కుటుంబాలకు షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అదేవిధంగా 78కుటుంబాలకు కల్యాణ లక్ష్మి దరఖాస్తులను పరిశీలించి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెడుతున్న పథకాలతో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో సూరజ్‌కుమార్, తహసీల్దార్ షేక్‌అహ్మద్, జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, సర్పంచ్ బొంగు జంగయ్యగౌడ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎం.దయాకర చారి, సర్పంచ్‌లు రిక్కల సుధాకర్‌రెడ్డి, మాచర్ల కృష్ణ, సుర్వి నర్సింహ, బక్క శంకరయ్య, అంతటి రమేష్‌గౌడ్, ఎంపీటీసీలు బూర్గు కృష్ణారెడ్డి, నాయకులు చింతల దామోదర్ రెడ్డి, బాబా షరీఫ్, ఇబ్రహీం, ఎండీ ఖలీల్, ఆర్.రఘు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపురంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి



ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

● హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలి

చౌటుప్పల్: సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కార్యాలయ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. హాస్టల్‌లో టాయిలెట్స్ నిర్మించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫాంలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు తుపాకుల ముత్యాలు, నాయకులు బొల్లోజు సందీప్‌కుమార్, సురేష్, సాయికుమార్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

● సబ్సిడీ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

సంస్థాన్‌నారాయణపురం: షెడ్యూల్ కులాల కార్యాచరణ ప్రణాళిక 2017-18 సంవత్సరానికి వివిధ పథకాల కింద సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో సరస్వతి తెలిపారు. దరఖాస్తులు చేసుకోవడానికి ఆగస్టు 15 వరకు గడువు విధించినట్లు పేర్కొన్నారు.

● కెమిస్ట్ డ్రగ్గిస్ట్ పట్టణ అధ్యక్షుడిగా ప్రతాపరెడ్డి

చౌటుప్పల్ టౌన్: చౌటుప్పల్ కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడిగా అయ్యాడపు ప్రతాపరెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన అసోసియేషన్ సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా తొర్పునూరి వెంకటేష్, గర్దాసు నర్సింహ, ప్రధానకార్యదర్శిగా తిరందాసు వెంకటేష్, కోశాధికారిగా తిరందాసు వేణుకుమార్, సహాయ కార్యదర్శులుగా దూడల రమేష్‌గౌడ్, జంగం రవీందర్‌రెడ్డి, సభ్యులుగా ప్రశాంత్, నరేష్, రమేష్, సంజీవరెడ్డి ఎన్నికయ్యారు.

● పౌరసేవా పత్రం ప్రకారం పనులు జరగాలి

చౌటుప్పల్: ప్రభుత్వ కార్యాలయాల్లో పౌరసేవా హక్కుల ప్రకారం పనులు జరిగేటట్లు సమాచార హక్కు చట్టం జిల్లా సమన్వయ కమిటీ సభ్యుడు తాళ్ల యాదగిరిగౌడ్ ఆర్డీవోకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. పౌరసేవా ప్రకారం కార్యాలయల్లో పనులు జరగక రైతులు, విద్యార్థులు, ప్రజలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

● జానపద కళాకారుల నూతన కమిటీ

వలిగొండ: మండల పరిధిలోని చిత్తాపురం గ్రామ జానపద కళాకారుల సంఘం కమిటీని మండల అధ్యక్షుడు కూరిమెల్ల కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూపతి రాములు, ఉపాధ్యక్షుడిగా నోముల మత్స్యగిరి, కార్యదర్శిగా చేగూరి పాపయ్య, కోశాధికారిగా వల్లమల్ల అంజయ్య, సహాయకార్యదర్శిగా నర్సయ్య ఎన్నికయ్యారు.

● దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

రామన్నపేట: దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. బ్యాంక్‌లకు సంబంధం లేకుండా వికలాంగులకు రుణసౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. సోమవారం రామన్నపేటలో జరిగిన ఎన్‌పీఆర్‌డీ మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.

● వర్గీకరణ బిల్లు పార్లమెంటులో పెట్టాలి

భూదాన్‌పోచంపల్లి : ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు సోమవారం పదోరోజుకు చేరాయి. దీక్షలో తంగడిపల్లి భిక్షపతి, కలకొండ రంగయ్య, చుక్క జంగయ్య, చిన్నలచ్చి గణేష్, చుక్క ఇస్తారి, ఒరుగంటి కృష్ణ, కరగల్ల కుమార్, ఎడ్ల సీతరాములు, కుక్క కుమార్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ టౌన్: పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లును పెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో దాసరి యాదయ్య, శ్రీనివాస్, శంకర్, మహేష్, లింగస్వామి పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి : టీఆర్‌ఎస్వీ

వలిగొండ : మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందు, జిల్లా కన్వీనర్ ఒగ్గ శివకుమార్‌లు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి టీఆర్‌ఎస్వీ విద్యార్థి సంఘం కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థుల సభ్యత్వ నమోదుకు మంచి స్పందన లభిస్తుందన్నారు. విద్యార్థులకు కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, సన్న బియ్యం వడ్డన, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పాఠశాలలు ఇందుకు నిదర్శనమన్నారు. జిల్లాలో వలిగొండ మండలాన్ని సభ్యత్వ నమోదులో ముందుంచుతామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొనపూరి శ్రీశైలం, వంగపూరం శ్రీకాంత్, నార్కట్‌పల్లి సుధాకర్, కోరబోయిన ఎల్లస్వామి, జి.నవీన్, శివ, కృష్ణ, పరశురాం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ టౌన్: చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీగాయత్రి కళాశాలలో సోమవారం టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ నాయకులు ఒంటెద్దు లింగస్వామి, ఫర్హాన్, బాలకృష్ణ, కొండల్ శ్యాం, శివారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సుకేందర్‌రెడ్డి, లింగస్వామి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



వలిగొండలో మొక్క నాటుతున్న ఎంపీపీ తదితరులు

వలిగొండ: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని ఎంపీపీ శ్రీరాముల నాగరాజు తెలిపారు. సోమవారం మండలంలోని సుంకిశాల గ్రామంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భావితరాల జీవ ప్రాణి భూమి పై మనుగడ సాగించాలంటే చెట్లు అవసరమని అడవులను నరికి వేయకుండ కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పైళ్ల సంధ్యారాణి, ఎంపీడీవో విజయ నాయక్, పీఆర్‌ఏఈ ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచ్ చెర్కు శివయ్య, ఏవో శోభరాణి, ఈవోపీఆర్‌డీ పద్మావతి, ఏపీఎం జానీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : నాటిన ప్రతిమొక్కను సంరక్షించి పర్యావరణాన్ని పరిరక్షించాలని పోచంపల్లి ఎంపీపీ సార సరస్వతి అన్నారు. హరితహారంలో భాగంగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని గౌసుకొండ నుంచి పెద్దరావులపల్లి వరకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఇంటా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, పీఆర్‌ఏఈ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ హరీష్, ఈసీ యశోధ, స్థానిక సర్పంచు కొమ్ము అండాలు భిక్షపతి, ఎంపీటీసీ రేబుకుంట్ల సంధ్య లాలయ్య, కప్రాయిపల్లి సర్పంచ్ రాగీరు సత్యనారాయణ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: హరితహారంలో భాగంగా ప్రతిఒక్కరు తమవంతు బాధ్యతగా మొక్కలు నాటాలని ఎంపీడీవో కె.జానకిరెడ్డి, శ్రీహిందూ కళాశాల కరస్పాండెంట్ కొనకంటి భాస్కర్ రావులు కోరారు. రామన్నపేట శ్రీ హిందూ కళాశాలలో సోమవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నకిరేకంటి మొగులయ్య, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు యాదాసు లక్ష్మణ్, బీజేపీ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర చారి, మండల అధ్యక్షులు గర్దాసు సురేష్, గుర్కు సైదులు, కె.భిక్షపతి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



పోచంపల్లిలో మొక్క నాటుతున్న ఎంపీపీ తదితరులు

గ్యాస్ సమాచారం

చౌటుప్పల్, వలిగొండ, రామన్నపేట మండలాల వినియోగదారులు ఈ నెల 30 నుంచి 31 వరకు బుకింగ్ చేసుకున్నా వారికి మంగళవారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయబడును.

సినిమాలు

చౌటుప్పల్
అంజిరెడ్డి - గౌతమ్‌నంద
శ్రీనివాస - ఫిదా
భూదాన్‌పోచంపల్లి
సాయిరాం : గౌతమ్‌నంద

రేవణపల్లిలో.. టెలీఫిలిం షూటింగ్ సందడి



షూటింగ్‌లో పాల్గొన్న బుల్లి తెర హీరోయిన్ చిత్ర

రేవణపల్లి (భూదాన్‌పోచంపల్లి) : బుల్లితెర నటి చిత్రపై పలు సన్నివేశాలను సోమవారం మండల పరిధిలోని రేవణపల్లిలో చిత్రీకరించారు. బుల్లితెర ధారావాహిక 'ఒకరికి ఒకరు' టెలీ సీరియల్‌లో పలు సన్నివేశాలను దర్శకుడు హరిప్రసాద్, కెమెరామెన్ ప్రేమ్‌కుమార్ తెరకెక్కించారు. మూసీ పరివాహకమైన రేవణపల్లిలోని పచ్చని పైర్ల మధ్యన సన్నివేశాల చిత్రీకరణ జరిగింది. ఈ షూటింగ్ చూసేందుకు పరిసర గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు.



సన్నివేశంలో పాల్గొన్న నటులు

తగ్గని మోత.. తప్పని బాధ

- ప్రభుత్వం ఆదేశించినా మారని తీరు
- పుస్తకాల సంచులతో విద్యార్థుల తిప్పలు
- ప్రమాదం తప్పదంటున్న వైద్యులు
- ఆదేశాలను ఖాతరు చేయని విద్యాసంస్థలు
- తల్లిదండ్రులకు తప్పని మోతభారం

యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 901పాఠశాలలున్నాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలు 487, ప్రాథమికోన్నత పాఠశాలలు 129, ఉన్నత పాఠ శాలలు 285ఉన్నాయి. వీటిలో మొత్తం 1,07,957 మంది విద్యార్థులు విద్యాభ్యాసం సాగిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల బరువు విషయంలో పెద్దగా సమస్య లేనప్పటికీ ప్రైవేటు విద్యాసంస్థల్లోనే విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. అవసరం లేకున్న విద్యార్థుల తల్లిదండ్రులతో అధిక పుస్తకాలు కొనిపించి వారిపై బలవంతంగా రుద్దుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చొరవ తీసుకుని ఏ తరగతి ఎన్ని పుస్తకాలు ఉండాలి.. వాటి బరువు ఎంత ఉండాలన్న విషయాలను ఇటీవల స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఉత్తర్వుల ప్రకారం 1, 2 తరగతుల పుస్తకాల బరువు 1.5కిలోలకు మించరాదని స్పష్టం చేసింది. 3,4,5 తరగతులకు గరిష్ఠంగా మూడు కిలోల బరువు ఉండాలని సూచించింది. ఇక 6,7తరగతులకు గరిష్ఠంగా నాలుగు కిలోలు, 8,9తరగతులకు 4.5కిలోలు ఉండాలని నిర్ణయించింది. ఇక పదో తరగతి విద్యార్థులకు 5కిలోల బరువు పుస్తకాలు ఉండేలా చూడాలని స్పష్టమైన ఆదే శాలు జారీచేసింది. అయితే ఈ విషయమై ఇళ్లల్లో, విద్యార్థుల తల్లిదండ్రుల్లో చర్చలు జరుగుతున్న పాఠశాలల్లో దీనిపై ఏ మార్పు కనిపించడం లేదు. చిన్న పిల్లలు సైతం 8-10కిలోల బరువు ఉన్న పిల్లలు బ్యాగులను తగిలించుకుని భారంగా పాఠశాలలకు వెళ్తున్నారు. పాఠశాలలకు ఎంత పేరు ఉంటే అందులో చదివే పిల్లలు అంత ఎక్కువ బరువు మోసుకెళ్తున్నట్లు విద్యావేత్తలు పేర్కొంటున్నారు. కొన్నిచోట్ల పిల్లలు బరువు మోయ లేకపోతుండడంతో వారిని బడికి పంపించేటప్పుడు, తిరిగి ఇంటికి తీసుకువచ్చేటప్పుడు తల్లిదండ్రులు బ్యాగ్‌లను మోస్తున్నారు. కాగా మరికొంత మంది ద్విచక్రవాహనాలపై తమ పిల్లలను వదిలేసి వెళ్తున్నారు.



పుస్తకాల మోతపై ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. వాటిని పాటిం చాలని ప్రైవేటు విద్యాసంస్థలకు స్పష్టం చేసింది. తమ ఉత్తర్వులు అమలయ్యేలా చూడాలని అధికారులకు పూర్తి స్వేచ్ఛనిచ్చింది. ఈ విషయమై తల్లి దండ్రులు కూడా చొరవ చూపాలని కోరింది. కానీ, వాటిని అమలు చేసే వారు కనిపించడం లేదు. అవస రమున్నా... లేకున్నా.. కిలోల కొద్దీ పుస్తకాలు ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు ఇప్పటికీ మోస్తూనే ఉన్నారు. వారంతా రోజు అధి కారులకు కనిపిస్తున్నా.. తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో తగ్గని మోతతో విద్యార్థులకు భారం తప్పడం లేదు. సాక్షాత్తూ పుస్తకాల మోతపై ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదు.

(చౌటుప్పల్)



ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయాలి



పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల పుస్తకాల బరువు విషయంలో ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చినప్పటికీ ఎక్కడ అమలుకు నోచుకోవడం లేదు. విద్యార్థులు పుస్తకాల మోత బరువుతో ఇబ్బందులు పడడంతోపాటు అనారోగ్యాలకు గురవుతున్నారు. కొన్ని పాఠశాలల్లో ఎంత ఎక్కువ హోంవర్క్ ఇస్తే ఆ పాఠశాల అంత పెద్దదనే భావనలో ఉన్నారు. విద్యార్థుల మోత బరువు స్టేటస్ సింబల్‌గా మారింది. ఇప్పటికైనా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు స్పందించి ప్రభుత్వ మార్గద ర్శకాలు పాటించాలి.

- బాతరాజు సత్యం, విద్యార్థి తండ్రి

ప్రభుత్వ ఉత్తర్వుల ఆలస్యంతో సమస్య

పుస్తకాల బరువు తగ్గించాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు బాగున్న విద్యా సంవత్సరం ప్రారంభమైన ఒకటినర నెలల తర్వాత ఉత్తర్వులివ్వడంతో ఏమీ చేయలేకపోతున్నట్లు కొంతమంది తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో చర్చించగా ఇప్పటికిప్పుడు పుస్తకాల ధరలు తగ్గించ లేమని, వచ్చే విద్యాసంవత్సరం నుంచి చూదామని చెబుతున్నారని మరికొంత మంది పేర్కొంటున్నారు. అయితే చిన్న వయస్సులో ఎక్కువ బరువులు మోస్తే వెన్నుముకపై అధికభారం పడుతుందని, దీర్ఘకాలంలో దుష్ప్రభావాలు పడుతాయని వైద్యులు హెచ్చరి స్తున్నారు. వెన్నునొప్పి, గూని వంటి రోగాలు వచ్చే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. వీలైనంత త్వరగా బరు వును తగ్గిస్తే మంచిదని సూచిస్తున్నారు.



"ప్రతి శిశువుకు ప్రకృతి అందించే అమూల్య సంపద తల్లిపాలు. బిడ్డకు తల్లి పాలు అమృతంతో సమానం. ప్రేమానురాగాలతో బిడ్డకు తల్లి పాలుపట్టిస్తే జీవితాంతం ఆరోగ్యంగా మనుగడ సాగిస్తారు. శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో, వజ్ర సమానమైన రోగ నిరోధక శక్తిని పొందాలంటే తల్లి పాలు కీలకం. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పడితే తల్లితోపాటు బిడ్డకు ఆరోగ్యకరం. ఎన్నోరకాల వ్యాధుల నివారణకు దోహదం చేస్తుంది."


(నల్లగొండఅర్బన్/నిడమనూరు)


ముర్రుపాలే అమృతం

- అమ్మపాలతో తల్లీబిడ్డకు ఎంతో ఆరోగ్యం
- అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు
- తల్లి పాల విశిష్టతపై ప్రచారం
- నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

తల్లిపాలపై సరైన అవగాహన లేకపోవడంతో 60శాతం పిల్లలు రక్తహీనతకు గురవుతున్నారు. 56శాతం శిశు మరణాలు సంభవిస్తున్నాయి. ఇంతటి విశిష్టత కలిగిన తల్లి పాలను బిడ్డ ఎంత వయస్సు వచ్చేవరకు ఇవ్వాలి. రోజుకు ఎన్నిసార్లు ఇవ్వాలి.. తల్లిపాలు పుష్కలంగా రావాలంటే ఏం తినాలి.. ముర్రుపాలు బిడ్డకు ఎప్పుడు పట్టాలి.. ఇలా అనేక అంశాలపై అందరికీ అవగాహన ఉండకపోవచ్చు. ఆధునిక కాలంలో అమ్మలకు ఇలాంటి విషయాలపై అసలు అవగాహన ఉండకపోవచ్చు. ఇలాంటి విషయాలను తెలియజేస్తూ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతను చాటేందుకు మంగళవారం నుంచి జిల్లాలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించనున్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో కార్యక్రమాలను నిర్వహించేందుకు సన్నద్ధమయ్యారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో గర్భిణులు, బాలింతలకు అవగాహన కలిగించేందుకు ప్రత్యేక తరగతులు, శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. ఆరోగ్య శాఖ సహకారంతో ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను చేపట్టనున్నారు.







తల్లికి ప్రయోజనాలు

తల్లిపాలు శిశువుకే కాకుండా తల్లికి కూడా ఎన్నో ప్రయోజనాలున్నాయి. శిశువుకు పాలివ్వడం వల్ల తల్లి శరీరం తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటుంది. రక్తహీనత నుంచి కాపాడుకుంటుంది. తల్లిపాలు ఇవ్వడం వల్ల అండ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉండే అవకాశాలే ఎక్కువగా ఉంటాయి. స్థనాల్లో పాలు గడ్డలు కట్టకుండా తల్లికి, శిశువు ఆర్యోగ్యానికి ఎంతో మేలు.



తల్లికి బోలెడు లాభాలు

- తల్లులు చనుబాలు ఇవ్వడం వల్ల బిడ్డలకు మాత్రమే కాకుండా తల్లులకు సైతం ఎన్నో లాభాలు ఉన్నాయనే విషయాన్ని తల్లులు గ్రహించాలి. గర్భదారణ తర్వాత రక్తస్రావ ప్రమాదం తగ్గడంతోపాటు త్వరగా కోలుకుంటారు. జీవితాంతం ఆరోగ్యంగా ఉంటారు.
- చనుబాలు ఇచ్చినందు వల్ల ఊబకాయం వచ్చే ప్రమాదం తగ్గుతుంది. గర్భానికి పూర్వం ఉన్న బరువును పొందగలుగుతారు.

తల్లిపాలు పుష్కలంగా రావాలంటే

- గర్భిణీగా ఉన్నప్పటి నుంచే పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి. పాలు, చేపలు, గుడ్లు, వెల్లుల్లిపాయ, పండ్లు, తాజా కూరగాయలు తగిన మోతాదులో తీసుకోవాలి.

ముర్రుపాలే మురిపాలు

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం. పుట్టగానే శిశువుకు ముర్రుపాలు పట్టిస్తే శిశువుకు ఎంతో ఆరోగ్యం. శిశువులు ఆరోగ్యంగా ఎదగా లంటే తల్లిపాలే ప్రధానం. పుట్టిన గంటలోపే శిశువులకు ముర్రుపాలు తాపించా లని, ఇలా చేస్తే శిశువులు అనారోగ్యం బారిన పడకుండా ఉంటారు. పుట్టినప్పటి నుంచి 6నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలి. తల్లిపాల ప్రాధాన్యంపై చాలామందికి తెలియదు. మొదటి ఆరు నెలలు శిశువుకు ఎలాంటి ఇతర ద్రవ పదార్థాలు ఇవ్వకుండా తల్లిపాలనే పట్టాలని వైద్యులు సూచిస్తున్నారు. మంచినీరు కూడా అవసరం లేదు. తల్లి పాలతోనే శిశువుకు సరిపోయే పోషకాలు సమృద్ధిగా ఉండడం వల్ల పిల్లలకు తల్లిపాలే పట్టించాలి. ఇతర డబ్బా పాలు పట్టించడం వల్ల శిశువులకు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. తల్లి శిశువుకు పాలివ్వలేని స్థితిలో ఉన్నప్పుడు సురక్షితమైన పద్ధతిలో పాలు ఇవ్వవచ్చు.



ముర్రుపాలు తప్పనిసరి ఎందుకంటే

- బిడ్డ పుట్టిన మొదటి అరగంట లోపు తల్లులకు వచ్చే పాలను ముర్రు పాలు అంటారు.
- ఇవి ఖచ్చితంగా బిడ్డకు పట్టాల్సిందే. దీనివల్ల రోగ నిరోదకశక్తి పెరగడమే కాకుండా శివువుకు సమతుల్యమైన పోషకాహార పదార్థాలు అందుతాయి. ఇందులో మాంసకృత్తులతో పాటు విటమిన్ ఏ ఉంటుంది.
- ముర్రుపాలు వ్యాధులు రాకుండా శిశువును కాపాడుతాయి.
- శిశువు పేగులను శుభ్రంచేసి మొదటి మలవిసర్జనకు దోహదం చేస్తాయి.
- తల్లులు సహజంగా బిడ్డకు సరిపడా పాలు రావడం లేదని అనుకోవడం అపోహ మాత్రమే.
- ఆరు నెలల వరకు తప్పనిసరిగా బిడ్డకు రోజూ 8నుంచి 10సార్లు పాలివ్వాలి.

బిడ్డకు లాభాలివి

- తల్లిపాలు శిశువుకు సంపూర్ణమైన సంతులిత ఆహారాన్ని అందిస్తాయి.
- శిశువులకు అవసరమయ్యే విటమిన్లు, ప్రొటీన్లు తల్లి పాలలో పుష్కలంగా లభిస్తాయి.
- రక్తహీనత నుంచి కాపాడుతాయి.
- తొలి నెలలో వివిధరకాల అంటు వ్యాధుల నుంచి రక్షిస్తాయి.
- బిడ్డ మనోవికాసానికి తల్లిపాలు ఎంతగానో తోడ్పడతాయి.
- ఎలర్జీ, అస్తమా, డయాబెటిస్ తదితర వ్యాధులు రావు.
- బాల్యం, యవ్వనంలో ఊబకాయం వచ్చే ప్రమాదం తక్కువ.



తెలుగు అకాడమీ స్టడీ మెటీరియల్‌కు 'పేట' వాసి

- గురుకుల మెయిన్స్‌కు స్టడీ మెటీరియల్ సిద్ధం
- 'వృక్షశాస్త్రం' సబ్జెక్టు మెటీరియల్ రూపకర్త సైదులు
- ప్రస్తుతం అనాజిపురం మోడల్‌స్కూల్‌లో బయోలజీ టీచర్‌గా విధులు
- జిల్లా నుంచి ఎంపికైన ఏకైక వ్యక్తి
- చదివింది తెలుగు మీడియం.. రాసింది ఇంగ్లీష్‌లో..


కలెక్టరేట్, సూర్యాపేట : సమాజంలో ప్రతి వ్యక్తిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. దానిని సరైన మార్గంలో ఉపయోగిస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుంది. కానీ, కొందరు వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికితీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారు. మేధావుల మౌనం సమాజానికి హానికరం. మేధావులు ఎక్కడో జన్మించరని, వారంతా సమాజంలోని ప్రజల్లో నుంచి వచ్చేవారని పలువురు తరచూ వారి అభిప్రాయం వెల్లడిస్తుంటారు. అయితే కొంతమంది వ్యక్తులు వారిలో దాగి ఉన్న ప్రతిభకు సానపెట్టి ఏదో ఒకటి సాధించాలని తపన పడుతుంటారు. అదే కోవకు చెందిన ఉపాధ్యాయుడు బండి సైదులుగౌడ్. గరిడేపల్లి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన బండి సైదులుగౌడ్ ప్రస్తుతం పెన్‌పహాడ్ మండలంలోని అనాజిపురం మోడల్ పాఠశాలల్లో పీజీటీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే తనలోని ప్రతిభకు పదునుపెట్టాడు. ఇటీవల తెలుగు అకాడమి గురుకుల మెయిన్స్ కోసం రూపొందించిన స్టడీమెటీరియల్ బుక్స్‌లో సైదులు ఒక రచయితగా ఎంపికయ్యాడు.

గురుకుల స్టడీ మెటీరియల్‌లో జిల్లా వాసి

తెలుగు అకాడమి గురుకుల మెయిన్స్ కోసం పోటీపడే అభ్యర్థులకోసం పలు సబ్జెక్టుల్లో స్టడీ మెటీరియల్‌ను తయారు చేసింది. అందుకోసం వివిధ జిల్లాల నుంచి పలువురు ఉపాధ్యాయులను ఎంపిక చేసింది. అందులో సూర్యాపేట జిల్లావాసి సైదులుగౌడ్ 'వృక్షశాస్త్రం' సబ్జెక్టును రూపొందించడానికి ఎంపికయ్యాడు.

గురుకుల మెయిన్స్‌కు స్టడీ మెటీరియల్ సిద్ధం

గతంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉండేది కాదు. దీంతో ఎంతో మంది అభ్యర్థులు ప్రైవేట్ సంస్థలు రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను ఆశ్రయించేవారు. దీంతో తెలుగు అకాడమి అభ్యర్థుల సౌకర్యార్థం వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకోసం స్టడీ మెటిరియల్‌ను రూపొందిస్తుంది. అందులో భాగంగా ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన గురుకుల మెయిన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థులకోసం తెలుగు అకాడమి వివిధ సబ్జెక్టులకు సంబంధించిన స్టడి మెటిరియల్‌ను రూపొందించింది. అనం తరం వాటిని మార్కెట్‌లోకి విడుదల చేయడం జరిగింది. దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో మేలు చేకూరింది. ఈ మెటీరియల్‌ను సులభంగా, సరళ పదాలతో అర్థమయ్యే రీతిలో రూపొందించడంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా చాలా సులభంగా చదువుకోవడానికి అవకాశం కలిగింది. వీటి ధర కూడా తక్కువగా ఉంటుంది.



చదివింది తెలుగు మీడియం

ప్రతిభకు మీడియం అడ్డంకి కాదని నిరూపించాడు సైదులు. ఇటీవల గురుకుల పాఠశాలల టీచర్స్ ఎంపికకోసం తెలుగు అకాడమి రూపొందించిన స్టడీ మెటీరియల్ రచయితగా సైదులుగౌడ్ ఎంపికే ఒక ఉదాహరణ. ఎందుకంటే సైదులు ప్రాథమిక స్థాయి నుంచి పీజీ వరకు తెలుగు మీడియంలో చదివాడు. కానీ, 'వృక్షశాస్త్రం' సబ్జెక్టులో మెటీరియల్ ఇంగ్లీష్‌లో రాశాడు. చదివింది తెలుగు మీడియం అయినప్పటికీ తనలో దాగిఉన్న ప్రతిభను వెలికితీసి పోటీ పరీక్షలకు సిద్దమయ్యే అభ్యర్థులకు ఆంగ్లభాషలో స్టడీమెటీరియల్‌ను అందించాడు.



ప్రభుత్వ తిరస్కారమే ఆంగ్లంపై పట్టు

గతంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల ఎంపికకోసం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లో కేవలం ఆంగ్లభాషలో విద్యనభ్యసించిన అభ్యర్థులు మాత్రమే అర్హులుగా ప్రకటించడం జరిగింది. దీంతో తెలుగు మీడియంలో చదివినంత మాత్రాన ఆంగ్లంలో పట్టులేదనుకోవడం అపోహ మాత్రమేనని సైదులు నిరూపించాడు. తెలుగు భాషలో చదివిన వారిని ఆనాడు ప్రభుత్వం మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల ఎంపిక పరీక్షకు అనర్హులుగా ప్రకటించింది. దీనిపై కోర్టు ఉత్తర్వుల ద్వారా పరీక్ష రాశారు తెలుగు మీడియం అభ్యర్థులు. కానీ, పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలో మొదటి, రెండవ ర్యాంకులు తెలుగు మీడియం అభ్యర్థులు సాధించారు. అందులో సైదులు రెండో ర్యాంకు సాధించాడు. ఆనాటి నుంచి ఆంగ్లంలో పట్టు సాధించాలని తపన పూనాడు. దీంతో ఆంగ్లంలో రాణిస్తూ ప్రస్తుతం బొటనీలో అనేక వ్యాసాలను ఆంగ్లంలో రాశాడు.

కష్టపడితే ఫలితాలు వస్తాయి



ప్రతి వ్యక్తి కష్టపడితే ఫలితాలు సాధించవచ్చు. ఏదైనా రంగంలో రాణించాలనుకుంటే దానిపై దృష్టి సారించాలి. ఒకవైపు ఉద్యోగం చేస్తూనే తెలుగు అకాడమీకి స్టడీ మెటీరియల్‌ను అందించా. భవిష్యత్‌లో జీవశాస్త్ర భోధనా పద్దతులపై పుస్తకం రాయనున్నా. నిరుద్యోగ యువత ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.

- బండి సైదులుగౌడ్, మోడల్ స్కూల్, ఉపాధ్యాయుడు

At present member nations of NATO?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. ICC Women's Cricket World Cup 2017 won by…
1) England 2) India
3) South Africa 4) Australia

2. 105th Indian Science Congress 2018 to be held in
1) Osmania University, Hyderabad
2) S.V.University, Tirupati
3) University of Mysore, Mysore
4) University of Mumbai, Mumbai

3. Find the wrong pair?
1) National Voters Day : January 25
2) National Science Day : February 28
3) National Mathematics Day : March 22
4) National Civil Services Day : April 21

4. Name the largest economy in the European Union (EU)?
1) United Kingdom 2) France
3) Germany 4) None of these

5. Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?
1) Ministry of Home Affairs
2) Ministry of Law and Justice
3) Ministry of Women and Child Development
4) Ministry of Human Resource Development

6. The United Nations declared 2017 as…..
1) International Year of Family Farming
2) International Year of Soils
3) International Year of Pulses
4) International Year of Sustainable Tourism for Development

7. Nobel Prizes are awarded every year in …..
1) 5 categories 2) 6 categories
3) 7 categories 4) 8 categories

8. Find the Indirect Tax?
1) Income Tax 2) Corporate Tax
3) Gift Tax 4) Goods and Service Tax

9. National Democratic Alliance (NDA) was founded in
1) 1998 2) 1999 3) 2000 4) None of these

10. At present member nations of NATO?
1) 27 2) 28 3) 29 4) None of these

11. Who is associated with Bachpan Bachao Andolan?
1) Medha Patkar 2) Anna Hazare
3) Baba Amte 4) Kailash Satyarthi

12. Income Tax Day observed every year in India on…..
1) June 29 2) July 24
3) August 29 4) September 15

13. Which country has recently declared total independence from IMF and World Bank (WB)?
1) North Korea 2) South Korea
3) Bolivia 4) Myanmar

14. Who is Takehiko Nakao?
1) The President of New Development Bank
2) The President of Asian Development Bank
3) The President of World Bank
4) The President of Asian Infrastructure Investment Bank

15. Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?
1) Harmanpreet Kaur 2) Poonam Raut
3) Rajeshwari Gayakwad
4) Mithali Raj

16. Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to
1) Mauritius 2) Trinidad and Tobago
3) Jamaica 4) Panama

17. Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..
1) 24 July 2017 2) 25 July 2017
3) 26 July 2017 4) 27 July 2017

18. Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?
1) Veerappa Moily 2) Shashi Tharoor
3) Ashwani Kumar 4) None of these

19. Rahul Chaudhari is associated with which sport?
1) Billiards 2) Hockey
3) Shooting 4) Kabaddi

20. Who among the following person is NOT associated with BRICS countries?
1) Mauricio Macri 2) Vladimir Putin
3) Jacob Zuma 4) Xi Jinping

21. Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?
1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by defeating Stan Wawrinka (Switzerland).
3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
4) All of the above

FOR ALL COMPETITIVE EXAMS

22. Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?



1) Amitabh Bachchan
2) Shah Rukh Khan
3) Priyanka Chopra 4) None of these

23. Match the following?

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. Shikha Sharma is the MD & CEO of……
1) Kotak Mahindra 2) AXIS Bank
3) HDFC Bank 4) ICICI Bank

25. The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...
1) Arvind Subramanian
2) Arvind Panagariya
3) Ajit Kumar Doval
4) Nand Kishore Singh (N. K. Singh)

26. The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..
